మహోన్నతమైన నూనె లన్నిటిలో మిన్నయిన
బైకో ప్రొటెక్టు వారి
పరిమళరోజ్ అగరు బత్తి
మరియు యితర సరుకులు అన్నిటను వారి అరుదించుడు.
ప్రతి బత్తి పరిమళ జతి టిన్నులో భద్రపరచుట
ఉచితము
Mattupalli Samba Murthy
Arundelpet, Guntur 2.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H 506 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 51, సంచిక 334

కె. వీరరాఘవగారి
ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

విజయవాడ, శుక్రవారం 12 3-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

కేరళ శాసనసభలో ప్రతిపక్షంగా ఉండాలనే కాంగ్రెస్ అభిమతం

ప్రభుత్వనిర్మాణానికి పూనుకోరాదని పార్లమెంటరీబోర్డు ఏకగ్రీవనిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 11 :

కాంగ్రెస్‌పార్టీ కేరళలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయదని, కేరళ శాసన సభలో అది ప్రతిపక్షంగానే వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు నిర్ణయించింది.

పార్లమెంటరీబోర్డు నేడిక్కడనమావేశమై గంటసేపు కేరళ పరిస్థితిని గురించి చర్చించిన తర్వాత దాని నిర్ణయాలను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ పత్రికల వారికి తెలియజేశారు.

కేరళలో ఉత్తరోత్తరా కాంగ్రెస్ నిర్వహించగల పాత్రపై బోర్డు సభ్యులలోఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, నేటి నిర్ణయం ఏకగ్రీవంగా జరిగినదని ఆయన చెప్పారు.

కేరళలో ఏవయినా "వైనాటిట్" ప్రభుత్వానికి కాంగ్రెస్ తన తోడ్పాటును యివ్వగలదా అని ప్రశ్నించగా, అతివాదకమ్యూనిస్టులుగాని, కేరళ కాంగ్రెస్‌గాని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లయితే తాము ప్రతిపక్షంగానే వుండిపోతామని ఆయన అన్నారు.

దీనికి, కేరళలో ప్రజాస్వామ్య ప్రభుత్వస్థాపనను కాంగ్రెస్ నిరోధిస్తున్నదని అర్థం తీసుకోనవచ్చునా అని అడుగగా, నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా ఎలా పనిచేసేది కాంగ్రెస్ చూపించాలని తాను అనకూడదా అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదురుప్రశ్న వేశారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు, ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి గార్లతో పాటు, బోర్డులోని ఇతర సభ్యులైన శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, ఎస్. కె. పాటిల్, వై. బి. చవాన్, జగ్‌జీవన్‌రామ్, శ్రీమతి ఇందిరాగాంధీగార్లు కూడా నేటి సమావేశానికి హాజరైనారు.

ప్రత్యేకహోదాపై కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, కాంగ్రెస్ అధ్యక్షుని అభ్యర్థనపై కేరళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. సి. అబ్రహాం, శ్రీ పనంపల్లి గోవిందమీనన్‌లు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్షం కొత్త నాయకుని ఎన్నుకొనడానికి మార్చి 15 వ తేదీన తిరువేంద్రంలో సమావేశమవుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

అనంతరం ఎన్నికల ఫలితాల దృష్ట్యా సంస్థలోని లోపాలను గురించి చర్చించడానికి, సంస్థ విషయమై ప్రజలలో ప్రచారాన్ని తీవ్రతరంచేసే నిమిత్తం ఒక కార్యక్రమాన్ని రూపొందించడానికి పి. సి. సి. అధ్యక్షుడు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు.

కేరళలో జరిగిన ఎన్నికల గురించి జిల్లా వారిగా కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజు పార్లమెంటరీబోర్డు సమావేశంలో వివరించినట్లు తెలుస్తున్నది.

1957 సం. లో జరిగిన ఎన్నికలలో పోల్చుచూస్తే ఎటువంటి సన్నికల పొత్తులేక ఈసారి కాంగ్రెసు సంతృప్తి కరంగానే ఎన్నికలలో పెరిగి కొచ్చినట్లు పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఈ ఎన్నికలలో ఒక్క కాంగ్రెసు పార్టీ మటుకే ఎటు మత ప్రాతిపదిక లేక పొటీచేసిందని కొందరు సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అటుపిమ్మటజరిగిన మంత్రి వర్గ సమావేశములో ప్రధాని శాస్త్రి తన సహచరులకు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయాలను తెలియజేశారు.

గిరి ఢిల్లీ ప్రయాణం రద్దు

తిరువేంద్రం, మార్చి 11 : రాష్ట్రంలోని ఎన్నికల ఫలితాల సందర్భంగా భారత ప్రభుత్వంలో సంప్రతింపుల నిమిత్తం న్యూఢిల్లీ వెళ్ళాలనుకొన్న గవర్నర్ శ్రీ పి. వి. గిరి తన ప్రయాణాన్ని రద్దుచేసుకొన్నారు.

శ్రీ గిరి నేటి ఉదయం మద్రాసు వెళ్ళారు. నాలుగు రోజులతర్వాత ఆయన ఇక్కడకు తిరిగివస్తారు.

అప్పుడు వివిధ పార్టీల నాయకులను సమావేశపరచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి గల అవకాశాలను గురించి చర్చించగలరని అనుకొంటున్నారు.

మూడు ట్రాక్టర్ కర్మాగారాల స్థాపన

రాజ్యసభలో ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 11 : దేశంలో ట్రాక్టర్లను తయారుచేయడానికి ఎలక్ట్రికరంగంలో మూడు కర్మాగారాలు నెలకొల్పుదానికి సంకల్పించినట్లు కేంద్ర పరిశ్రమ, సప్లయిశాఖల ఉపమంత్రి శ్రీ బిజుదేంద్రమిశ్రా నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ ఎం. సి. షా ప్రశ్నకు శ్రీ మిశ్రా సమాధానమిస్తూ ఈ కర్మాగారాలు నెలకొల్పడంలో సహకరించడానికి సోవియట్ యూనియన్, జెకోస్లొవేకియా, ఫ్రాన్సు సంసిద్ధత తెలిపాయని చెప్పారు.

ఒక కర్మాగారం విషయంలో అప్పుడే నివేదిక అందినదని, మిగిలిన రెండింటి నివేదికలకోసం ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని శ్రీ మిశ్రా తెలియజేశారు. తృతీయ ప్రణాళికలో సాలీనా పదివేల ట్రాక్టర్ల ఉత్పత్తిచేయాలని లక్ష్యమని, చతుర్థ ప్రణాళికలో సాలీనా 40 వేల ఉత్పత్తి చేయాలని అంచనావేసినట్లు, ఉపమంత్రి పేర్కొన్నారు.

లండన్, మార్చి 12 :

జూన్ నెల 17 వ తేదీ నుండి కామన్వెల్తు ప్రభుత్వముల సమావేశం యిచ్చట జరుగగలదని నేడు అధికారపూర్వకంగా ప్రకటించారు.

కాంగ్రెసేతర ప్రభుత్వంకోసం ఏపార్టీకైన అతివాదులమద్దతు

రాష్ట్రపతిపాలన అంతంచేయాలని పట్టుదల

సంబూద్రిపాద్, జ్యోతిబాసుల ప్రకటన

త్రివేంద్రం, మార్చి 11 :

కేరళలో యీ నెలాఖరుకు అంతమయ్యే రాష్ట్రపతి పరిపాలనే విధంగానైనా మరి కొనసాగకుండా చూడాలని, అందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చెయ్యాలని అతివాది కమ్యూనిస్టుపార్టీ కృతనిశ్చయం చేసుకున్నది.

పై విషయాన్ని నేటి మధ్యాహ్నం శ్రీయుతులు జ్యోతిబాసు, నంబూద్రిపాద్ తిరువురూ ప్రకటించారు.

తమ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం ఇవ్వని పక్షంలో, మరో కాంగ్రేసేతర పార్టీకి మంత్రివర్గ నిర్మాణంలో మద్దతు ఇవ్వడానికే వారు సిద్ధంగా ఉన్నారు.

ఒకవేళ ఎస్. ఎస్. పి. వారు మంత్రివర్గం ఏర్పాటుచేస్తే వారికి మద్దతు ఇవ్వగల అవకాశాలను తమ పార్టీ ఆలోచిస్తుందని వారు చెప్పారు

పోతే కేరళ కాంగ్రెసు ముస్లింలీగుల కలయికలతో మంత్రివర్గం ఏర్పాటు అయ్యే పక్షములో ఆ పార్టీల కార్యక్రమ పథకాన్నిబట్టి కమ్యూనిస్టుల చేయూత ఉంటుంది. "ఏది ఏమైనాసరే, మాకు రాష్ట్రపతి పరిపాలన కొనసాగింపుకు ఇష్టంలేదు. మా దృక్పథం అందుకు అనుగుణంగా అవసరాన్నిబట్టి మారుకుంటాము" అని ఆ నాయకులు చెప్పారు.

ఇందుకు అవసరమైన అవకాశాలను చర్యలను చర్చించే నిమిత్తం ఎర్నాకులంలో ఏదమూడో తారీఖున పార్టీ జిల్లా ప్రతినిధులు పాల్గొనే సమావేశం జరుగుతుంది. ఇందులో జైలు వెలుపలనున్న 11 మంది అతివాద పార్టీ శాసనసభ్యులు పాల్గొంటారు. శ్రీ జ్యోతిబాసు హాజరవుతారు. "వారి కార్యక్రమం స్థూలంగా" అప్పుడు నిర్ణయిస్తారు.

పార్టీ కార్యవర్గం ఎన్నికలను 21 మంది సభ్యులు జైలులోనే ఉండగానే చెయ్యాలా ? అనే విషయంకూడా అప్పుడు నిర్ణయిస్తారు. వారి పార్టీయొక్క ముఖ్యమైన కోరిక ఒక్కటే. "తమ పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయవలిసినదిగా గవర్నర్ కోరాలి" అని శ్రీ జ్యోతిబాసు అన్నారు. "ఎన్నికలలో నెగ్గిన డిటెన్యూలను విడుదలచెయ్యాలి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానంపట్ల కాంగ్రెస్‌కు గౌరవం ఉన్నట్లులేదు. అని కూడ ఆయన విమర్శించారు.

ఏది ఏమైనా రాష్ట్రపతి పాలనకు అంతం తెచ్చే ఉద్దేశంతోనే అన్ని ప్రయత్నాలు చేస్తారు. ఆ లక్ష్యంలోనే ఎస్. ఎస్. పి.తోను స్వతంత్రులతోను, ముస్లింలీగుతోను, చర్చలు జరుపుతాము". అంతేకాదు మితవాద కమ్యూనిస్టులతోకూడా చర్చలు చేస్తాము అని శ్రీ జ్యోతిబాసు ప్రకటించారు. "మా పార్టీ ఎస్. ఎస్. పి. మంత్రివర్గాన్ని ఏర్పరచే అవకాశాలను పరిశీలిస్తుంది".

అయితే కేరళ కాంగ్రెసుకు మద్దతు ఇచ్చే ఆలోచన తమకేంలేదు ఒకవేళ "కేరళ కాంగ్రెసు, లీగ్ కలిసి మంత్రివర్గం ఏర్పాటుచేస్తే అవకాశాలు ఉంటే అప్పుడువారి 'కార్యక్రమం'పిమిటని అడుగుతాము. ముఖ్యంగా డిటెన్యూల విడుదల విషయంలో వారి అభిప్రాయం ఏమిటో కనుక్కుంటాము" ఎందుకంటే రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన తొలిరోజునే వీరు ప్రజలకు మంచికానిని ఏదైనా చేస్తే వేం వారిని పడగొట్టవలసి వస్తుంది" అని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

ఇక ఎర్నాకులం సమావేశంలోనే డిటెన్యూలను విడుదలచేయమని ఎలా ఆందోళన చెయ్యాలోకూడా నిర్ణయిస్తారు.



జెనీవా సభ ఏర్పాటు

రష్యా, ఫ్రాన్స్ అంగీకారం

పారిస్, మార్చి 11 : వియత్నాం సమస్య పరిష్కారానికి జెనీవా మహాసభ తిరిగి ఏర్పాటు చేయడానికి సోవియట్ యూనియన్, ఫ్రాన్సు అంగీకరించాయని పారిస్‌లో నేడిచి విరమణ చేస్తున్న రష్యా రాయబారి శ్రీ సెర్జీ విన్ోగ్రడోవ్ నేడు చెప్పారు.

సభాపతికి అమలాపురం న్యాయాధికారిక్షమాపణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 : శాసనసభ్యునికి సభాపతిద్వారా సమ్మన్లు పంపినందుకు అమలాపురం న్యాయాధికారి క్షమాపణ చెప్పుకున్న కారణంగా ఆయనపై సభాహక్కుల నేరం మోపి చర్య తీసుకోన అవసరంలేదని సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి చేసిన సూచనకు శాసనసభ ఆమోదించింది.

ఈ విషయాన్ని తెలిసిన వదలివేయరాదని పలువురు సభ్యులు పేర్కొనగా "మనం కొంత ఔదార్యంతో ప్రవర్తించి ఈ విషయాన్ని ఇంతటితో వదలివేస్తే బాగుంటుంది" అని సభాపతి అన్నారు.

వ్యాయశాఖమంత్రి శ్రీ బి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ సభాపతిని అగౌరవ పరచటం ఇక జరిగితే సహించబోమని మనం హైకోర్టుకు తెలియజేయవచ్చు" అని అన్నారు

వ్యవసాయంపై రాబడిపన్ను అసాధ్యం

ప్రతిపక్ష సభ్యుల సూచనకు మంత్రి నిరాకరణ : రెవిన్యూశాఖ పద్దులకు శాసనసభ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 11

వ్యవసాయదారులపై ఆదాయం పన్ను విధించాలని ప్రతిపక్ష సభ్యుల సూచనను రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో నిరాకరించారు.

రైతులకు ఆదాయ వ్యయాల లెక్కలు రాసుకొనే అలవాటు లేనందున ఈ సూచన అమలు పెక్కు చిక్కులతో కూడుకొన్నదనీ, ఆచరణ సాధ్యం కాదనీ శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు.

వ్యవసాయంపై రాబడి పన్ను, కమతాలకు గరిష్ఠ పరిమితుల విధింపు అనే రెండింటికీ పొసగదనీ, ఇప్పటికే కమతాల పరిమితి, భూసంస్కరణలు ఉన్నందున వ్యవసాయ రాబడిపన్ను విధింపు గురించి యోచించడం అర్థం లేదనీ మంత్రి వివరించారు.

రెవిన్యూ, తత్సంబంధమైన శాఖల పద్దులపై శాసనసభ చర్చకు సమాధానంచెబుతూ ఆయన పై విధంగా అన్నారు.

నిత్యావసర వస్తువులపై అమ్మకంపన్ను రద్దుచేయాలన్న ప్రతిపక్ష సభ్యుల సూచనను కూడా ఆయన నిరాకరించారు. అమ్మకం పన్ను మొత్తం 20 కోట్ల రూపాయలలో 15 కోట్ల రూపాయలు వ్యవసాయోత్పత్తులపైననే ఉంటుందనీ, అందువేత ఈ సూచనను ప్రభుత్వం ఆమోదించడ మనేది ఊహాతీతమనీ ఆయన అన్నారు.

మంత్రి సమాధానం చెప్పినపిమ్మట ఆ శాఖ పద్దులను సభ ఆమోదించింది. ప్రతిపక్షాల కోత తీర్మానాలన్నీ వీగిపోయాయి. పల్లపు భూములపై శిస్తు నిర్ణయంలో (దాన్ని తగ్గించడంలో) ప్రభుత్వ వైఫల్యాన్ని, బంజరుభూములను బీదలకు పంపిణీ చేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని విమర్శిస్తూ ప్రవేశపెట్టిన కోతతీర్మానంపై ఓటింగ్ జరగాలని ప్రతిపక్ష సభ్యులు కోరారు. దానికి అనుకూలంగా 61 ఓటు, వ్యతిరేకంగా 89

(మిగిలిన 3 వ పేజీలో)

అతివాద, మితవాద తేడాలు లేకుండా

"కమ్యూనిస్టులపై నిషేధం విధించాలి"

లోక్‌సభలో స్వతంత్రపార్టీ ఉపనాయకుని సూచన : అతివాదుల అరెస్టుపై చర్చ

న్యూఢిల్లీ, మార్చి 11 :

అతివాద, మితవాద తేడాలులేకుండా మొత్తం కమ్యూనిస్టులను దేశవ్యాప్తంగా నిషేధించాలని, లోక్‌సభలో స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ పి. కె. దేవ్ సూచించారు.

"అతివాదులు మితవాదులు అనే తేడా ఏమీ పూహాజనితమైంది. మనం ప్రజాస్వామ్య విధానాలను ఈ విధంగా ఉండబూన్ని సహించలేమని అయన" పేర్కొన్నారు

దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన అతివాద కమ్యూనిస్టులపై వ్యతిరేకంగాను సమర్థిస్తూ బాడా లోక్‌సభలోనేడు తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి.

గత మాసం 18వ తేదీన, శ్రీ నందా ప్రకటించిన అతివాదుల దేశద్రోహ చర్యలపై, పేర్కొనబడ్డాలకు చెందిన 16 మంది సభ్యులు ప్రత్యేకంగా కోరినపిమ్మట, ఈ ప్రత్యేక చర్చ జరిగింది.

స్వతంత్రపార్టీ ఉప నాయకుడు చర్చ నారంభిస్తూ "కుటి, ఎడమ లేకుండా దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులను బహిష్కరించాలని కోరారు. మితవాదుల నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ మాట్లాడుతూ శ్రీ నందా ప్రకటన ఆత్మరక్షణకు అవకాశంలేని సందర్భంలో అందుకు చేసిన ప్రయత్నమన్నారు. కేరళ 'ఎన్నికలు ఈ విషయంలో నిర్ణయాన్ని తమకుతామే ఇచ్చాయి. మా పార్టీకి, అతివాదులకు ముఖ్యంగా ఎన్నో తేడాలున్నాయి. కాని ప్రభుత్వం తమ అధికారాన్ని వారిపట్ల ఇలా వాడుకోడాన్ని మేము ఖండిస్తాము" అన్నారు ఇంకా ఈ విషయంపై శ్రీ విద్యావరన్ (కాంగ్రెస్) శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి (ఇండి) శ్రీ హెచ్. వి. కామత్ (పి. ఎస్. పి.) శ్రీ కాపాలైద్య (జనసంఘం) ఎ. ఖ్యంగా చర్చలో పాల్గొన్నారు.

"వ్యాయవివారణ జరపాలనే శ్రీ ముఖర్జీ తన ప్రసంగంలో కోరారు. "ప్రజాస్వామ్య విరుద్ధంగా ఈ చర్య జరిగింది"ని శ్రీ ఖిమాయే అన్నారు.

అతి మూత్ర రోగులందరికీ ఉచిత సలహా

మూత్రమువ్వారా చక్కెర వెలువడుల "మెల్లిటస్" అతిమూత్రవ్యాధి, (Diabetes Mollitus) చక్కెరలేకుండ తరచుగా మూత్ర విసర్జన జరుగుట "ఇన్‌సిపిడస్" అతిమూత్ర వ్యాధి (Diabetes Insipidus) అనబడును. అమిత ఆకలి, దాహము శరీరమంతాపొట్టు, బరువు తగ్గి పోవుట ఈ వ్యాధియొక్క ముఖ్య చిహ్నములు. ఇవేగాక, చర్మవ్యాధులు, దురద, మూత్రకోశము, కాలేయము బలహీనమగుట మున్నగునవిగూడ పొడసూపవచ్చును. వీటికి వెంటనే తగుచర్యతీసికొనకున్నచో దృష్టిమాంద్యము, నిద్రలేమి, కీళ్లవాతము, మానసిక శారీరకశ్రమలయందు అయిష్టత మున్నగువాటికి దారితీయవచ్చును. ఇటువంటి లక్షణములలో బాధపడుచున్న లోగులు, ఎన్‌టెక్షన్లు, కటిన పత్యములు, ఉపవాసములు లేకుండా తమ వ్యాధిని నివారణ చేసుకొనుటకు తగిన ఉచిత వైద్యసలహా కొరకు మాకు వ్రాయవచ్చును. మందిపోకముందేమాకు వ్రాయండి.

VENUS LABORATORIES (A.P) P.O. BOX NO. 587 CALCUTTA-1.

విజయ ఇటీ కొత్త స్నేహం సంపాదించింది... న్యూట్రిన్ కొత్త అభిమానిని పొందింది.

Nutrine SWEETS

న్యూట్రిన్ స్వీట్స్

కేక్ కేక్.... ఎంచక్కా ఉన్నాయా!! న్యూట్రిన్ కమ్మని రుచి ఏ పాపకైనా, ఎంత పెద్దకైనా ఆనందం కలిగించుటలో ఎన్నిగానాంచినది.

కొనండి న్యూట్రిన్..... ఇవ్వండి న్యూట్రిన్

న్యూట్రిన్ కన్ ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
చిత్తూరు - ఆంధ్రప్రదేశ్

గొప్ప ప్రారంభము

* శ్రీ విజయా టాకీస్ *

గుంటూరులో

12 3 - 1965 శుక్రవారం ఉదయం గం॥ 9-30 లకు

శ్రీ సుందర్‌లాల్ సహతా గారిచే ప్రారంభింపబడును

శ్రీ వి. శ్రీనివాసాచారి ఐ. ఎ. ఎస్, గుంటూరు జిల్లాకలెక్టరు వారు అధ్యక్షత వహింతురు.

మాతో సహకరించిన కార్మిక బృందానికి, టెక్నీషియన్లకు, వర్తక ప్రముఖులకు, అ... మానులకు, మిత్రులకు, మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందన లర్పిస్తున్నాము.

భవదీయులు,

శ్రీరామమూర్తి, మధుసూధనరావు.

వియత్నాం సమస్య :

విబంధ రాజ్యాల సభ టిటో సూచన :

భారత్ అనుకూలం

బెల్‌గ్రేడ్, మార్చి 11 : వియత్నాంలో క్లిష్ట పరిస్థితిని నివారించేందుకు, ఉభయ పక్షాలవారు యుద్ధ పద్ధతిని విడనాడి, రాజకీయంగా పరిష్కరించుకోవాలని విబంధ దేశాలు సంయుక్తంగా విజ్ఞప్తి చేయడానికి గల అవకాశాలు గురించి యుగోస్లావియా పరిశీలిస్తున్నట్లు పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు.

దౌత్యస్థాయిలో విబంధ రాజ్యాల ప్రతినిధుల సభ ఏర్పాటుచేయాలనే శ్రీ టిటో ప్రతిపాదన పునస్కరించుకుని ఆ సభలో పాల్గొనడానికి భారత్ అంగీకరించగలదని నేడు న్యూఢిల్లీలో అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

ఇండోనేషియా, అల్జీరియా, మాలి, సిరియా, ఘనా, ఇండోనేసియా, మొదలగు 16 విబంధరాజ్యాధినేతలకు ఈసందర్భములో యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో వ్యక్తిగతంగా లేఖలు వ్రాసినట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

భారత్ అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 11 : వియత్నాం సమస్యగురించి చర్చించడానికి విబంధ రాజ్యాలు సమావేశం కావాలని మార్షల్ టిటో చేసిన ప్రతిపాదనపై భారతప్రభుత్వం ఇంకా తన అభిప్రాయం వెలువరచ ఉంది.

దౌత్యస్థాయిలో జరిగే సమావేశంలో పాల్గొనడానికి భారత్ అంగీకరించగలదని నేడిక్కడ అభిజ్ఞవర్గాలవారు తెలియజేశారు.

కల్యాణదుర్గము పంచాయతీ ఆఫీసు

(అనంతపురం)

టెండరు నోటీసు

కల్యాణదుర్గము పంచాయతీ ఆఫీసునకు ఒక లోటరీ విషయం (Hand Rotory) వస్త్రాలు చేయు విషయములో వీలువేసిన టెండర్లు పదగు పంచాయతి కార్యనిర్వాహకాధికారివల్ల 17—3—65 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడును. అదే దినము 4—15 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. డిపాజిట్టు మొత్తము రూ. 100—00 లొక్క రూపములో కాని, దాయదుర్గము స్టేటుబాంకుకు డ్రాఫ్టు రూపములోకాని మరియు కల్యాణదుర్గము సబ్ ట్రెజరీకి డ్రాఫ్టు కాని పంపించవచ్చును. టెండరు కండిషన్లు మార్చుటలో కాని, టెండర్లు మంజూరు చేయుటలో కాని పంచాయతీకి అధికారముండును.

కల్యాణదుర్గం 6—3—65 } (సం) పి. చెన్నారెడ్డి కార్యనిర్వహకాధికారి.

చక్కనిపాండ్ లచే బాధపడు వారికి

—ముఖ్య విషయము—

మా ప్రధాన వైద్యులు

శ్రీ శంకర నారాయణ, B.A.B.L., ప్రఖ్యాత సిద్ధ వైద్యులు, మృత్యువుల నివారణలు యీ క్రింది కేంద్రము నందు వస్తున్నారు. తామర, తెల్లమచ్చలు, విడుము, ఏనాయి వగైరా వ్యాధులవారు వారిని సంప్రదించి, బొత్తములు పుచ్చుకొనండి.

గూడూరు: 14-3-65 వ తేదీ 9 నుండి మ॥12 గంటల వరకు మా దగ్గర కాఫీ.

నెల్లూరు: 14-3-65 సా॥ 5 నుండి రాత్రి 8 గంటల వరకు కోమల విలాస్

కావలి: 15-3-65 వ॥ 9 నుండి మ॥12 గంటల వరకు మణిక్ కాఫీ.

ఒంగోలు: 15-3-65 సా॥ 5 నుండి రాత్రి 8 గంటల వరకు కొప్పిశెట్టి కాఫీ.

బీరాపు: 16-3-65 వ॥ 9 నుండి మ॥ 12 గంటల వరకు ఉదయ్ లాడ్జ్.

కావలి: 16-3-65 సా॥ 5 నుండి రాత్రి 8 గంటల వరకు ఉదయ్ లాడ్జ్.

కావలి: 17-3-65 వ॥ 9 నుండి మ॥ 12 గంటల వరకు కృష్ణ పరమేశ్వరి లాడ్జ్.

కావలి: 17-3-65 సా॥ 5 నుండి రాత్రి 8గంటల వరకు ఉదయ్ శ్రీకృష్ణ భవన్.

విజయవాడ: 18-3-65 వ॥ 9 నుండి 12 వరకు & మ॥ 2 నుండి సా॥ 5వరకు (ఉదయం సాయంత్రం) మా దగ్గర కాఫీ.

మచిలీపట్నం 19-3-65 వ॥ 9 నుండి 12 వరకు & మ॥ 2 నుండి సా॥ 5వరకు (ఉదయం & సాయంత్రం) ఇందిర భవన్.

హైదరాబాదు: 20-3-65 వ॥ 9 నుండి 12 వరకు & మ॥ 2 నుండి సా॥ 5 వరకు (ఉదయం & సాయంత్రం) లాజ్ మహల్ హోటల్ కింగ్‌కోఠి.

ANANDA VAIDYASALAI-PA[illegible] (s. i.)

సర్వేసరావు టౌన్ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ పదహారించిన రు. 1,16,805. ఎస్టిమేటు పనులకు తేది 24—3—65 తేది సాయంత్రము 4—00 గంటల వరకు నిర్ణీత ఫారములో సీలు వేసిన టెండర్లు కమీషనరు వారిచే తీసికొనబడును. పనరు టెండర్లు అదేరోజు 4—30 గంటలకు తెరువబడును. ఇతర వివరములు, టెండరు ఫారములు మునిసిపల్ ఇంజనీరు గారివద్ద నుండి పొందవచ్చును.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తము
1.	ఫీల్‌బరన్ పేటలో ఎలిమెంటరీ పాఠశాల నిర్మించు నిమిత్తము.	రు. 43,000.
2.	మురియు 27 యితర వంతెనలు కట్టుట, కాలువలు కట్టుట, రోడ్డు వేయుట మొదలగు పనులు.	రు. 73,000.

వి చంద్రారెడ్డి, కమీషనరు.

అల్లూరు గ్రామ పంచాయతీ

వేలము నోటీసు

నెల్లూరుజిల్లా, అల్లూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన ఈ క్రింది స్థలములలో 1965—66 సం.నకు ఫీజులు మరియు లీజు హక్కులను పంచాయతీ కార్యాలయము ఆవరణలో తే 19—3—1965 తేది శుక్రవారము, మ. 2 గంటలనుండి అవసరమైన దరిమిలా తేదీలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగముగా వేలము చేయబడును. ప్రతి పాటదారు సరియైన డిపాజిట్టు కట్టి వేలం షరతులకు లోబడి వేలంలో పాల్గొనవలయును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1.	కూరగాయల మార్కెట్టులో ఫీజు వసూలు చేసుకొను హక్కు	50/—
2.	మత్స్య మాంసముల మార్కెట్టులో ఫీజు వసూలు హక్కు	25/—
3.	బండ్లదొడ్డియందు ఫీజు వసూలు హక్కు	50/—
4.	బస్‌స్టాండులో ఫీజు వసూలు హక్కు	100/—
5.	మార్కెట్లు, PWD ఆఫీసు మరియు బస్ స్టాండు వద్ద గల పంచాయతీ స్థలాలలో అంగళ్లు పెట్టుకొను హక్కు (ఒక్కొక్కటికి)	5/—
6.	పంచాయతీలోని రెండు గానుగల లీజు హక్కు (ఒక్కొక్కటికి)	10/—
7.	పంచాయతీలోని రెండు శ్మశానములలో గడ్డి కోసుకొనుహక్కు (ఒకటికి)	5/—

టెండరు నోటీసు

1965—66 సం.నకు కావలసిన ఈ క్రింద తెలిపినవి సప్లయి చేయుటకు 20—3—65 తేది ఉ. 11 గంటల వరకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడి అదే రోజు 11—30 గంటలకు హాజరైన టెండరుదారుల ఎదుట తెరువబడును. ప్రతి టెండరు సరియైన డిపాజిట్టు కట్టిన రసీదుతోటి ఇవ్వవలయును.

1. చెత్త మరియు మురికినీటి బండ్లకు 4 ఎద్దులు సప్లయి చేయుట (ఒకటికి) 25/—
2. వీధి దీపములకు తెల్లకిరసనాయిలు సప్లయి చేయుట 25/—
3. తెల్ల సున్నము సప్లయి చేయుట 15/—
4. ఆఫీసునకు కావలసిన స్టేషనరీ సప్లయి చేయుట 25/—

పై తెలిపిన వేలం మరియు టెండరు నోటీసుల పూర్తి వివరములు కార్యాలయము నందు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

గ్రామ పంచాయతీ కార్యాలయం అల్లూరు 9—3—65 } (సం) జె జయగోపాల్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండర్ నోటీసు

సీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోర్ట్ ఆఫీసరు, కాకినాడ వారిచే 3—4—1965 తేదీ సాయంకాలము 3 గంటలవరకు "కాకినాడ రేవులో బర్మా—షెల్ గోదాముల మరామత్తు" అను పని నిమిత్తము తీసికొనబడును. టెండరు డాక్యుమెంట్లు దర ఖాస్తు పైని పదిరూపాయల ఇరువదిపైసలు వెల్లించి 8 3—1965 నుండి 4 65 తేదీవరకు ఆఫీసు పనిచేయు కాలములో స్టేట్ పోర్ట్ ఆఫీసు, కాకినాడనుండి పొందవచ్చును. కంట్రాక్టు స్వభావము— K1 లస్‌సమ్ ఎర్నెస్టు మని డిపాజిటు— రు. 1875 సెక్యూరిటీ డిపాజిటు రు. 1875

కేప్టెన్ యం సత్యానందం, స్టేట్ పోర్ట్ ఆఫీసరు, కాకినాడ.

చిత్రలేఖన పోటీ

జాతీయ పాడుపు కార్యక్రమం

జాతీయ పాడుపుకు సంబంధించిన చిత్రలేఖన పోటీకై స్కెచ్‌లు, కార్టూన్లు, డిజైన్లు, డ్రాయింగులు, పెయింటింగులు మొదలగునవి కోరబడుతున్నాయి. పోటీలో గెలుపొందిన ప్రతి రకానికి రు. 50 బహుమతిగా యివ్వడం జరుగుతుంది. 7 వరకూ బహుమతులు వుంటాయి. ఎంట్రీలను 31—3—65 తేదీలోగా రాష్ట్ర కమీషనరు, జాతీయ పొదుపు కార్యక్రమం, రెవెన్యూ బోర్డు, హైదరాబాదు — వారికి పంపించాలి.

పిల్లవాడు కనుబడుట లేదు

బెల్లూరుజిల్లా, కావలి గ్రామం, పచ్చిపులుసు మాలియాద్రి అను కుర్రవాడు వయస్సు 11సంవత్సరములుయేళ్ళు 3 1/2అడుగులు. యర్రగా, బక్కచిక్కగా నుండును. కోలముఖము, నమ్మరుక్రాపు, మాటలు ధాటిగా మాట్లాడలేడు. పేరు, వూరు చెప్పగలడు. తే 22—2—1965 ది మధ్యాహ్నం 11 గంటలనుండి కనబడుటలేదు. దుస్తులు కాకి నిక్కరు పాప్లిన్ గళ్ల చొక్కా వేసుకొనివున్నాడు అచూకీ తెలిసినగాని, తీసుకొనివచ్చినను గాని పారితోషికము, ఖర్చులు లుంచి రు. 50 —లు బహుమానముగా యివ్వబడును. యీ క్రింది అడ్రసుకు తెలుప ప్రార్థన. పిల్లవాని తండ్రి పచ్చిపులుసు నారాయణసెట్టి, టెలిఫోన్: 31. పి. పి. ట్రంక్‌రోడ్, కావలి నెల్లూరుజిల్లా.

ప్రముఖ కళాకారులకు, సిల్పులకు, లలితకళాఅకాడమీ ఉపాధ్యక్షులు శ్రీ ఎన్. ఎన్. బెంద్రి గత నెల 28 వ న్యూఢిల్లీలో విందు భవన్‌లో అవార్డులు అందజేశారు. కొయ్యతో చెక్కిన ఒక శిల్పానికిగాను శ్రీ గులి అనిల్ జాకబ్‌కు అవార్డు లభించింది.

* * ఆకాశవాణి * *

శనివారం. మార్చి 13:

హైదరాబాద్ ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 కార్యక్రమ వివరణ 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 గాన కదంబం 7.45 భావ్వాలి, నాట్ 8.15 విజయవాడ వలె.

మ. 11.45 మాధ్యమిక పాఠశాలకు 12.15 బి వలె 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రేడియో కళాశాల 1.30 స్వరవల్లరి 1.40 హిం. వా. 2.00 సుగంధసంగీత్ 2.20 చూల్‌పహాల్ 2.55 శ్రోతల ఉత్తరాలకు 3.00 కన్నడ శ్రోతలకు 3.15 మరాఠీ శ్రోతలకు 3.30బాలానందం

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 బి వలె 7.15 బి వలె 7.45 నాటిక 8.00 బి వలె 8.45 ఈ మాసపుపాట 9.15 ఉ. వా. 9.30 సంగీత కార్యక్రమము 11.05 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ బి

కడప (265.5 మీటర్లు)

విశాఖట్నం (322.6 మీటర్లు)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు

ఉ. 6.30 ఎ వలె 8.00 ఎ వలె.

మ. 11.45 మందాసాంబ్రిదేవి 12.30 ఎ వలె 2.01 వీణ ధనం 2.10 లలితసంగీతం 3.30 ఎ వలె.

సా. 6.00 ఎ వలె 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 8.00 మందాసాంబ్రిదేవి 9.30 ఎ వలె 11.05 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.30 ప్రసార విశేషాలు 6.45 భక్తిరంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 8.15 ప్రాంజలి 8.30 సి. సరోజ, సి. లలిత

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.30 వార్తలు—వ్యాఖ్యలు 1.40 హిం. వా. 2.00 బొమ్మరిల్లు.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.40 పల్లెపాట 7.45 లల్లా నాటిక 8.00 కల్పలత 8.45 లలితసంగీతం 9.25 వీణా సంగీతం 9.30 సంగీతకార్యక్రమము 11.05 ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.45 మంగళగానం 6.55 అరుల్ నాక్కు 7.00 తుదిప్పాడల్‌గల్ 7.15 త. వా. 7.30 పేరువు 8.00 మధురసంగీతం.

మ. 1.00 కదంబం 1.40 హిం. వా. 1.50 గీతమంజరి 2.00 త. వా. 2.10 వాద్యగోష్ఠి.

సా. 5.30 కె. రాజగోపాలన్, కె. ముత్తుకృష్ణన్ 6.05 ప్రాంతీయశీయిదిగర్ 6.20 గ్రామస్థులకు 7.15 త. వా. 7.30 పళని విజయలక్ష్మి 8.45 వయొలిన్ త్రయం, 9.30 సంగీతకార్యక్రమము 11.00 ప్రసార సమాప్తి.

మద్రాసు బి

ఉ. 6.45 ఎ వలె 7.15 సుప్రభాతం 7.30 ఎ వలె.

మ. 1.00 ఎ వలె 1.40 గీతమంజరి 3.30 ముత్తుక్కువియల్ పిల్లలకు.

సా. 5.30 పాశ్చాత్యసంగీతం 6.05 ఎ వలె 6.20 వాణిజ్య ప్రకటనలు (ఆంగ్లం) 7.15 సంగీతమాల 7.30 నాటిక (తమిళం) 8.15 ఎవలె 9.45 పాశ్చాత్యసంగీతం 11.05 ప్రసారసమాప్తి.

—:o:—

ఆర్. టి. సి. బాల్ బ్యాడ్‌మింటన్ పోటీలు

నూజివీడు, మార్చి 11: స్థానీయ ఎం. భాస్కర్ హుస్సేన్ స్మారక బాల్‌బ్యాడ్‌మింటన్ పోటీలకు ఆర్. టి. సి. అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీ ఎం. వి. రమణయ్య ఈ నెల తొమ్మిదవ తేదీన ప్రారంభోత్సవం చేశారు. షేక్ జహీరుద్దీన్ ఆటగాండ్రకు స్వాగతం చెప్పారు.

వివిధ డిపోలకు చెందిన 20 జట్లు పోటీలలో పాల్గొంటున్నవి. పోటీలు రేపటి వరకు ఉంటాయి.

పదవతేదీ జరిగిన ఆటలో బందరు జట్టును చీరాల జట్టు 2— 0 గేమ లతోనూ, విజయవాడ జట్టును భీమవరం జట్టు 2— 0 గేములలోను వోడించాయి.

క్రీడారంగం

పాకిస్తాన్‌లో పశ్చిమ జర్మనీ క్రీడాకారులు

కరాచీ, మార్చి 11: పాకిస్తాన్‌లో 18 రోజులపాటు పర్యటించే నిమిత్తం పశ్చిమ జర్మనీ క్రీడాకారుల బృందం ఒకటి నిన్న ఇక్కడకు చేరుకున్నది. వారు ఈ 18 రోజులోను మూడు పోటీలలో పాల్గొని 28 వ తారీఖున జకర్తా బయల్దేరి వెడతారు.

విజయవాడలో డేవిస్ కప్ టెన్నిస్ ఫైనల్స్

విజయవాడ, మార్చి 11—డేవిస్ కప్ తూర్పు మండలం టెన్నిస్ ఫైనల్స్ పోటీలు విజయవాడ జింఖానా క్లబ్‌లో జరుగుతాయని తెలియవచ్చింది.

అఖిల భారత లాన్ టెన్నిస్ సంఘంవారు ఫైనల్స్‌ను ఆంధ్రలో జరపడానికి అనుమతి యిచ్చారు. దానిపై ఆంధ్ర టెన్నిస్ సంఘం జింఖానా క్లబ్‌లో పోటీల నిర్వహణకు నిశ్చయించింది.

ఆంధ్ర వెయిట్ లిఫ్టింగ్ జట్టు

విజయవాడ, మార్చి 11: ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి పాల్గవ తేదీ వరకు కోయంబత్తూరులో జరిగే జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనే ఆంధ్రరాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ జట్టు ఈ నెల 29 వ తేదీ విజయవాడనుంచి బయల్దేరి వెడుతుందని సహాయ కార్య దర్శి శ్రీ ఉప్పులూరి శ్రీమన్నారాయణరావు తెలియ జేస్తున్నారు.

హాకీలో ఎ. ఎస్ సి., మద్రాసు జట్ట డ్రా

బొంబాయి, మార్చి 11: బెంగుళూరుకు చెంది ఆర్మీనవ్లయికోర్, మద్రాసుఇంజనీరింగ్ గ్రూప్ జట్ల మధ్య నిన్న ఇక్కడ జరిగిన హాకీ సెమీ ఫైనల్స్ డ్రాలో ముగిసింది రెండు జట్లు చెరి ఒక గోలును సాధించాయి.

విజయవాడ వార్తలు

విజయవాడ రాజకీయ బాధితుల సమావేశం

విజయవాడ సిటీ కాంగ్రెసు 10 వ తేదీ సాయంకాలం ఆంధ్రరత్న భవనంలోని భావనారాయణపాలులో శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షతను సమావేశమై మార్చి 14 వ తేదీ సాయంకాలం నాలుగు గంటలకు విజయవాడ రాజకీయ బాధితులసభ ఆంధ్రరత్నభవనంలో జరపాలని తీర్మానించారు. భూములు ఇవ్వని రాజకీయ బాధితుల సమాచారాన్ని సేకరించి మార్చి 18 వ హైదరాబాదులో జరిగే జిల్లా కాంగ్రెసు అధ్యక్షుల సమావేశంలో పి. సి. సి. కోరిన ప్రకారం అందజేయడానికి ఈ సభను ఉద్దేశించారు.

హోటల్ వర్కర్స్ సంఘం సభ

విజయవాడ, మార్చి 11 : విజయవాడ హోటల్ వర్కర్స్ యూనియన్ నాల్గవ మహాసభ నే డిక్కడ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్ హోటల్ కార్మిక సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ బి. ధర్మభిక్షం (ఎం. ఎల్. ఎ) యూనియన్ పతాకం ఎగురవేశారు. కార్మికులు తమ సమస్యల పరిష్కారానికి కృషిచేయడంతోపాటు అవినీతి, అధిక ధరలు, లంచగొండితనానికి వ్యతిరేకంగా పోరాడాలని శ్రీ ధర్మభిక్షం ఉద్బోధించారు. హోటల్ కార్మికుల స్థితిగతులను గురించి ఖమ్మం పట్టణ హోటల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కనకరాజు వివరించారు. యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ ఎం. వి. ఆర్. రమణ వార్షిక నివేదిక ప్రవేశపెట్టారు. సభకు ముందు హోటలు కార్మికులు పూలరేగింపు జరిపారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, మార్చి 11: కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు.

1.	తెల్ల జొన్నలు	65—71
2.	దసి జొన్నలు	57—59
3.	పచ్చ జొన్నలు	54—57
4.	పసుపు	132
5.	కందులు	73 77
6.	ఎర్రకందులు (చిన్నవి)	66 50
7.	సెనలు	70-74
8.	మినుములు	57—65
9.	లకంలు	
10	శనగలు	94—95
11	ఉలవలు	50—52
12	బెలము	38 45
13	మిరప	150—205
14	చింతపండు	120—145
15	ఉలి గడ్డ	11—14.50
16	గోధుమలు	90—95
17	ఎర్రగోధుమలు	80—83
18	మక్కగోధుమలు	74—75
19	కుసుమలు	58.25—59
20	నువ్వులు	140—175
21	ఇలాతి పలుకు చిన్నది	93—101
22	ఇలాతి పుష్ప పెద్దది	130—132
23	ఆముదాలు	70—72
24	పత్తిగింజలు	51—52
25	మంచినూనె	22
26	పెద కందిపప్పు	108—110
27	చిన్న కందిపప్పు	94—95
28	మినపప్పు	84—85
29	పెసరపప్పు	108—110
30	శనగపప్పు	120
31	సిరిశనగపప్పు	
32	అంకపప్పు	
33	ధనియాలు	125—165
34	ఇలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, మార్చి 11: నముందాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరకులు, సిదియాంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు. 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 268
2. వెండి 10 గ్రాములు రు. 2—72

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, మార్చి 11 :

వెండి కిలోగ్రాం	రు. 275—00
వెండి చిల్లర ధర(10గ్రాములు)	రు. 2.78

వేరుశనగ నూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములు రెడీ రు. 212, 213

వేరుశనగ కాయలు

80 కిలోగ్రాములు

బోల్డు సుపీరియర్ కోడైపటాణి	రు. 89—00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరునత్తూరు	రు. 190—00

జొబ్బరినూనె

స్పిలన్ ఎం. ఎస్.	రు. 59—25
ఆరోన్	రు. 58—75
రాజా	రు. 58—75

వేరుశెనగ పిండి

(—)72 కిలోగ్రాములు బస్తా రు. 36.00

రాష్ట్రవార్తలు

మురివాడ నిర్మూలన పథకం

తెనాలిలో శ్రీ ఆలపాటిచే శంకుస్థాపన

తెనాలి, మార్చి 9: తెనాలిలో చినరావూరు మురికి వాడ నిర్మూలన పథకానికి, యానాది కాలనీ నిర్మాణానికి రాష్ట్ర పురపాలక, గృహ నిర్మాణ, దేవాదాయ ధర్మాదాయ శాఖలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఇటీవల శంకుస్థాపన చేశారు. (చినరావూరు మురుగు పారుదల పథకానికి శంకుస్థాపన జరిగినట్లు, రెండవ తేదీన ప్రచురించిన వార్త సరికాదు— సం)

ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు ప్రముఖ న్యాయవాది శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు జండా ప్రతిష్టాపన చేశారు.

మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎస్. ఎ. మూర్తు జా నివేదిక సమర్పిస్తూ, శ్రీ ఆలపాటి తెనాలి పురపాలక సంఘాధ్యక్షులుగా ఉన్నపుడు ఈ పథకం రూపొందించడమైనదని పేర్కొన్నారు.

యానాది సంఘాలవారు మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి ప్రసంగిస్తూ పట్టణం అందంగా ఉండాలంటే మురికివాడల నిర్మూలన జరగాలని ,ఇలాంటి పథకాలు అయిదు, ఆరు చేసుకోవాలని అన్నారు. శ్రీ సూర్యదేవర లక్ష్మీనారాయణ, శ్రీ లాల్ నాయక్ (సుగాలి) శ్రీ కన్నెగంటి రెడ్డమ్మ ప్రసంగించారు.

మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ప్రసంగిస్తూ ప్రతి పట్టణంలోని పేదవారికి తగిన వసతులు కలుగ జేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంలో ఇదొక భాగమని చెప్పారు. పట్టణాలలో నివసించే పేద కార్మికులకు గృహ వసతి కలుగజేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందన్నారు.

మునిసిపల్ ఆరోగ్యాధికారి శ్రీ జి. వి. సుబ్బరాజు వందన సమర్పణచేశారు..

దుకాణాల గుమాస్తాలకు గృహవసతికి విజ్ఞప్తి

తెనాలిలోని దుకాణాల గుమాస్తాల సంఘం తరపున అధ్యక్షుడు శ్రీఅలకుంటి కోటేశ్వరరావు మంత్రి శ్రీ ఆలపాటికి ఒక వినతిపత్రం సమర్పిస్తూ దుకాణాల గుమాస్తాలకు పర్తించే టట్లు ప్రభుత్వం గృహనిర్మాణ సౌకర్యం కలుగజేయాలని కోరారు.

మంత్రి సమాధానమిస్తూ తెనాలిలో కొంత భూమి కొనడం జరిగిందని, వీలైనంత వరకు కాలనీ నిర్మాణం జరుగగలదని దుకాణాల గుమాస్తాలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇచ్చుటకు కృషి చేస్తానని వాగ్దానం చేశారు. (స్వ. వి.)

కాకినాడ పురపాలక హెల్త్ ఆఫీసరు అరెస్టు

కాకినాడ, మార్చి 7—మ్యునిసిపలు హెల్త్ ఆఫీసరు శ్రీ ఎం. వి. వి. ఎల్. నరసింహారావు, ఆయన బంట్రోతు లంచం పుచ్చుకున్నారనే నేరంపై అరెస్టు చేయబడి, జామీనుపై విడుదల అయ్యారు. అవినీతి నిర్మూలనశాఖ (విశాఖపట్నం) డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ బి. పుల్లయ్య, పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ జి. వాయునందనరావుగార్లు, కాకినాడ ఇన్‌స్పెక్టరు శ్రీ జె. శ్రీరామమూర్తి సహాయంతో ఈ కేసు పట్టుకొన్నారు.

ఒక పంట చెరుకు డిపో యజమానినుంచి లైసెన్సు మంజూరు చేసే నిమిత్తం వారు సొమ్ము తీసుకున్నట్టు తెలుస్తున్నది. (స్వ.వి)

కాకినాడలో బళ్ళ కార్మికుల ప్రదర్శనం

కాకినాడ, మార్చి 10 : రైసుమిల్లుల బండ్ల కార్మికులు 1,200 మంది మార్చి ఒకటవ తేదీనుంచి సమ్మెచేస్తూ నిన్న జిల్లా కలెక్టరు కార్యాలయము ముందు తమ సంఘాన్ని గుర్తించాలని, వేతనాలు పెంచాలని కోరుతూ ప్రదర్శనలు చేశారు.

గణపవరం సమితి ఆదర్శ కృషి

19 గ్రామాలకు పంపునీటి పథకాలు

గణపవరం, మార్చి 10 : గణపవరం పంచాయితీ సమితిలోని లోకలపల్లి, కైపల్లి, సిదమర్రు, సరిపల్లి, వెంగపల్లి, కొత్తపల్లి, పి. గోపవరం గ్రామాలలో పంపునీటి మంచినీరు పథకాలు శాసనసభ్యులు శ్రీ పి.హెచ్. వి. మూర్తి రాజుగారు ఈ నెల 6వ తేదీన శంకుస్థాపనలు చేశారు. సమితి అధ్యక్షులు శ్రీ జె. వెంకట్రామయ్యగారు కూడా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

ఈ పథకాలలో లోకలపల్లి సిదమర్రులకు ఒకే లాకు దానికి 49,000 రూ.ల మిగిలిన వానికి 30 వేల రూపాయలు చొప్పున కాగలదు. దీనిలో సగం మొత్తాలను గ్రామస్థులు విరాళంగా ఇచ్చారు. కేశవరం, జె. కాకినాడ, పుండలపల్రు గ్రామాలకుకూడా ఈ పథకాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సంవత్సరాంతానికి ఈ సమితిలోని 19 గ్రామాలకు పంపునీటి సప్లయిలు జరగగలవు.

తిరుపతి గుడివాడ ఎక్స్‌ప్రెస్ బస్సు

(స్వకీయ విలేకరి)

గుడివాడ, మార్చి 9— గుడివాడనుంచి తిరుపతికి రాత్రిపూట ఎక్స్‌ప్రెస్ బస్సును ఈ నెల 5 నుంచి నడుపుతున్నారని స్థానిక ఆర్. టి. సి. అధికారి శ్రీ ఐ. కె. వి. జి. శంకరం ఆంధ్ర పత్రిక విలేకరికి తెలియజేశారు. ఈ బస్సు ఇక్కడ మధ్యాహ్నం 2—30 గంటలకు బయలుదేరి 4—02 గంటలకు విజయవాడ చేరుతుంది. అక్కడనుంచి రాత్రి 10 గంటలకు కావలి చేరి, ప్రయాణీకుల భోజన వసతికొరకు అక్కడ ఆరగంట ఆగుతారు. 10—30 గంటలకు అక్కడనుంచి బయదేరి తెల్లవారు జామున 3—45 గంటలకు తిరుపతి చేరుతుంది. అదే బస్సు ఆరోజు మధ్యాహ్నం 3—30 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరునటిరోజు తెల్లవారు జామున 4—25 గంటలకు గుడివాడ చేరుతుంది. తిరుపతి చేరే బస్సులో ఇదే మొదటిది అవుతుంది.

గుంటూరులో అగ్నిప్రమాదాలు

గుంటూరు, మార్చి 9: 7 వ తేదీ రాత్రి బ్రాంకురోడ్డుమీద ఉన్న నేషనల్ టాబాక్ కంపెనీకి చెనకనున్న శ్రీనివాసరావు హోటల్ 8 పూరిండ్లు కాలిపోయినవి. ఇవి పేదవారి గుడిసెలుకావు. ధనవంతుల గృహాలే.

గుంటూరుకు 5 మైళ్ల దూరంలో ఉన్న పుల్లడిగుంటలో 6 వ తారీఖున10 పూరిండ్లు కాలిపోయాయి. ఇందులో గడ్డివాములు, పుల్లల వాములు, చొప్పవాములు, గొడ్డువాములు ఉన్నాయి.

గుంటూరు సమీపంలో ఉన్న చేబ్రోలు, మోదుకూరు గ్రామాల్లో ఘృత్తం 6 గడ్డివాములు కాలిపోయినట్లు, వీటన్నిటిలోను గుంటూరు పైరుస్టేషన్ ఆఫీసరు శ్రీ ఎస్. ప్రభాకరావు తన సిబ్బందితో వెళ్లి మంటలు ఆర్పేందుకు కృషిచేశారు.

నిడదవోలులో 19 మంది జూదర్ల అరెస్టు

తాడేపల్లిగూడెం, మార్చి 9: నిడదవోలులోని జూదగృహాలపై నిన్నరాత్రి పోలీసులు దాడిచేసి 19 మందిని అరెస్టు చేశారు. రు. 2,665 లను స్వాధీనం చేసికొన్నారు.

ఒక క్లబ్‌పై దాడి చేసి వీడుగురిని అరెస్టు చేశారు. రు. 2,338—75 లను స్వాధీనపరచుకొన్నారు. మరొక్కబ్‌పై దాడి చేసి 12 మందిని అరెస్టుచేసి, రు. 326 లను పట్టుకున్నారు.

కొవ్వూరు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎం. గురుస్వామి, కొవ్వూరు ఇన్‌స్పెక్టర్ శ్రీ లక్ష్మణరావు, తాడేపల్లిగూడెం ఇన్‌స్పెక్టర్ శ్రీ రామచంద్రుడు సహాయంతో ఈ దాడులు జరిపారు.

పంచాయతీ సమితి ఎన్నికలు

(అనంతపురం)

టెండరు నోటీసు

పీలువేసిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోర్ట్ ఆఫీసరు, కాకినాడ వారిచే 3—4—1965 తేదీ సాయంకాలము 3 గంటలవరకు "కాకినాడ రేవులో బర్మా—షెల్ గోదాముల మరామత్తు" అను పని నిమిత్తము తీసికొనబడును. టెండరు డాక్యుమెంట్లు దరఖాస్తు పైని పదిరూపాయల ఇరువదిపైసలు వెల్లించి 8 3—1965 నుండి 4 65 తేదీవరకు ఆఫీసు పనిచేయు కాలములో స్టేట్ పోర్ట్ ఆఫీసు, కాకినాడనుండి పొందవచ్చును. కంట్రాక్టు స్వభావము— K1 లస్‌సమ్ ఎర్నెస్టు మని డిపాజిటు— రు. 1875 సెక్యూరిటీ డిపాజిటు రు. 1875

కేప్టెన్ యం సత్యానందం, స్టేట్ పోర్ట్ ఆఫీసరు, కాకినాడ.

విజయవాడ మునిసిపాలిటీ

నోటీసు

1965—66 సం.నకు జంతువధశాల, బండ్లదొడ్డి, సూయజ్ ఫారము, చింతచెట్ల ఫలసాయము వగైరాలపై ఫీజు వసూలు చేసుకొనే హక్కు ది. 22—3—65 ఉదయము గం. 10—30 వి.లకు మునిసిపల్ ఆఫీసులో బహిరంగవేలము వేయబడును.

వేలు నోటీసుకు సంబంధించిన షరతులు, ధరావతుల వివరములు బహిరంగ వేలములో పాల్గొనముందు దరఖా

నాగార్జునసాగర్‌ను కేంద్రం చేపట్టే సమస్య

ఇంకా ప్రణాళికాసంఘం పరిశీలనలో ఉన్నట్లు శాసనసభలో మంత్రి ఎ. సి. వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 11

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూనుకునే విషయం ఇంకా ప్రణాళికా సంఘం, కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదనీ, ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నుంచి "అవును"నిగాని, 'కాదు'నిగాని ఖచ్చితమైన సమాధానంకోసం రాష్ట్ర ప్రభుత్వం వేచిఉన్నదనీ, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ప్రకటించారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు, మరో తొమ్మిది మంది ఇతర సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయం వెల్లడించారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ఈ విషయమై (నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయమై) అనుబంధ ప్రశ్నావళిపరంపరను ఎదుర్కోవలసి వచ్చింది. అయితే ఈ వ్యవహారం ఇంకా పరిశీలనాదశలోనే ఉన్నదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంలో జాప్యం చేస్తూవుండుకు కేంద్ర ప్రభుత్వాన్ని పలువురు సభ్యులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిమిత్తం ఇచ్చిన ఋణాలపై వడ్డీరూపంలో రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తాన్ని చెల్లించవలసివస్తున్నదని కూడా వీరు ఈ సందర్భంలో పేర్కొన్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టు నిమిత్తం రు. 367.14 లక్షలు కేటాయించబడినట్లు మంత్రి తెల్పారు. శ్రీ రాజగోపాలనాయుడు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పోచంపాడు ప్రాజెక్టు అమలుకు అదనపు నిధులను కేటాయించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందనీ, అయితే పశ్చరంలభించగల వ్యవసాయోత్పత్తిదృష్ట్యాను, ప్రత్యేకించి ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభ దశలో ఉండటం దృష్ట్యాను ప్రస్తుత కేటాయింపులు చాలునని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తెలియజేసిందనీ మంత్రి చెప్పారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి కొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, ఈ ప్రాజెక్టుకు రు 92 లక్షలు విలువ గల విదేశీ ద్రవ్యం కావలసి ఉంటుందనీ, ఇందులో కనీసం రు. 80 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఈఏడు మంజూరు చేయగలదని ఆశిస్తున్నామన్నారు.

విదేశీద్రవ్యం పరిమితం కూడ్చుకొనటంలో జాప్యంవల్ల ప్రాజెక్టుపని నిల్చిపోదని ఆయన సభవారికి హామీ ఇచ్చారు. ఈ ఏడు మట్టిడామ్ నిర్మాణం ప్రారంభమవుతుంది కాబట్టి, ప్రాజెక్టు పని దెబ్బతినలేదనీ, 1965 సంవత్సరాంతానికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాగలదన్న నమ్మకం తమకు కలదనీ తెల్పారు.

శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, శ్రీశైలం ప్రాజెక్టు అమలుకు ప్రపంచ బేంకునుంచి ప్రభుత్వం రుణాలు కోరిందనీ, ఈ రుణాలు ఇప్పుడు పరిశీలనలో ఉన్నదనీ, వీటిపై ఇంతవరకూ ఎట్టి నిర్ణయాలు జరుగలేదనీ శ్రీ ఎ. సి. తెలియజేశారు. ఈ ప్రాజెక్టుకు రు. 12 కోట్లు విలువగల విదేశీద్రవ్యం కావలసి ఉంటుందనీ, డామ్ నిర్మాణం ఈ ఏడు ప్రారంభం కాగలదనీ వివరించారు. శ్రీశైలంవద్ద విమానాశ్రయం నిర్మించే విషయం పరిశీలనలో ఉన్నదనీ, ఇందుకు పెక్కు స్థలాలు ఆలోచనలో ఉన్నవనీ, ఎక్కడ నిర్మించేది నిర్ణయం కాగలదనీ కూడా ఆయన చెప్పారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, హిమాయత్‌సాగర్‌లోని ఇంజనీరింగ్ పరిశోధనా కేంద్రాన్ని ఈ ఏడు విస్తరించడం జరుగుతుందని పబ్లిక్‌వర్క్స్ మంత్రి తెలియజేశారు.

—:o:—

మైసూర్ రాష్ట్ర సిబ్బంది జీతాలు

మద్రాసుతో సమానంగా పెంపుదల

బెంగుళూరు, మార్చి 10 : మైసూరు రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగులందరి వేతనాల స్కేళ్లను కరువుభత్యం, ఇంటి అద్దె భత్యం మొదలైన వాటిని మద్రాసులో అమలులోవున్న స్కేళ్ళతోను, భత్యాలతోను సమానం చేయగలమని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బి. డి. జత్తి నేడు పార్లమెంటు మధ్య శాసన సభలో ప్రకటించారు.

—:o:—

రైల్వే అధికారి తెనాలి రాక

తెనాలి, మార్చి 11 : దక్షిణ రైల్వే డివిజన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ పోట్టిశ్వరన్ (మద్రాసు) విజయవాడ డివిజన్ కమర్షియల్ సూపరింటెండెంట్ తెలుగూరు, విన్న తనాలి రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులకు కల్గజేసిన సౌకర్యాలు తనిఖీ చేశారు. (స్వ. ప్ర.)



బోర్నీయూర్ వైమానికదళ స్థావరానికి నేడు కళాశాలవద్ద యిటవల జరిగిన శిక్షణాంతపు పెరేడ్‌లో అర్జునుడు మరియు విద్యార్థి చూపుతూ నిల్చుని ఉన్న ఎన్. ఎస్. బ్రార్‌కు, ఎయిర్‌వైస్ మార్షల్ పి. సి. లాల్ (భారత వైమానిక సిబ్బంది ప్రధానాధికారి) కాంస్య పతకాన్ని బహూకరించిన నాటి చిత్రం

వ్యవసాయం పై రాబడిపన్ను

(1 వ పేజీ తరువాయి)

ఓట్లు రావడంతో అది వీగిపోయింది.

గ్రామోద్యోగుల సమస్యను ప్రస్తావిస్తూ వారి వంశ పారంపర్య హక్కులను గురించి సుప్రీమ్ కోర్టు చెప్పిన తీర్పు ఆంధ్ర ప్రాంతంతోపాటు తెలంగాణా ప్రాంతానికికూడా వర్తిస్తుందనీ, ఈవిషయంలో న్యాయనిపుణుల అభిప్రాయాన్ని ప్రభుత్వం తెలుసుకొన్నదనీ ఆయన వివరించారు. అయితే తెలంగాణా ప్రాంతంలోని "పటేల్" అనే వ్యవస్థ అస్తిరూపమువంటి కాదా అనే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. గ్రామోద్యోగాలలో ఖాళీలేర్పడినప్పుడు వారి దగ్గరి బంధువులనే వారికి తగిన అర్హతలున్న పక్షంలో నియమించడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. తదనుగుణంగా బిల్లా అధికారులకు ఆదేశాలు జారీ అయినాయి.

ఉన్నితన్ కమిటీ సిఫార్సులపై ప్రభుత్వం ఏ నిర్ణయాలు గైకొన్నప్పటికీ, రాష్ట్రంలోని మారుమూలప్రాంతాల గ్రామోద్యోగుల సంఘాల ప్రతినిధులతో చర్చించిన పిమ్మటనే ఆ పని జరిగింది. ఉన్నితన్ కమిటీ సూచనలు సిఫార్సులు అయుక్తమైనవి గాను గ్రామోద్యోగులకు ప్రయోజనకరంగాను కనిపించిన సందర్భాలలో మాత్రమే వారి సంఘాల ప్రతినిధులతో చర్చించిన పిమ్మటనే అమలు జరుపడం జరిగింది. 1968 వరకు వేతనాల పెంపుదల కోరబోమని గ్రామోద్యోగులు అంగీకరించినప్పటికీ, సలుకు 3 రూపాయల వంతున తాత్కాలిక సర్దుబాటు మంజూరు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

రెవిన్యూ బోర్డును రద్దు చేయాలని శ్రీ పావిలాల చేసిన సూచనను ప్రస్తావిస్తూ పరిపాలనా సౌలభ్యరణల సంఘం పరిపాలనా సంబంధమైన అంశాలన్నిటిని పరిశీలిస్తున్నదని అందుచేత ఈ దశలో దానేమి చెప్పజాలనని ఆయన అన్నారు. భూమి శిస్తును రద్దుచేయాలన్న సూచనను నిరాకరిస్తూ, అనాదికాలం నుంచి కూడా పంటలో 6 వ వంతు ప్రభుత్వానికి చెల్లించే సంప్రదాయాన్ని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కూలీల కనీస వేతనాల చట్టం అమలు

ఏప్రిల్ 1 నుంచి కట్టుదిట్టమైన చర్యలు : శాసన సభలో మంత్రి గురుమూర్తి ప్రకటన

(ఆంధ్రపత్రిక సమితి) హైదరాబాద్, మార్చి 11

రాష్ట్రంలో వ్యవసాయ కూలీల కనీస వేతనాల చట్టాన్ని ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ నుంచి కట్టుదిట్టంగా అమలు చేయటం జరుగుతుందనీ, దీనివల్ల సుమారు ఒక కోటి మంది వ్యవసాయ కూలీలకు ప్రయోజనం కలుగుతుందనీ కార్మిక రవాణా శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి నేడు శాసన సభలో తెలియజేశారు.

వ్యవసాయ కూలీలకు మూడేళ్ల క్రితమే కనీస వేతనాలు నిర్ణయించటం జరిగిందనీ, కాని తగు యంత్రాంగం లేక వాటిని కట్టుదిట్టంగా అమలుచేసే వీలులేక పోయిందని కూడా ఆయన అన్నారు.

ఇందు నిమిత్తము 1965 ఏప్రిల్ 1వ తేదీనుంచి 20 మంది ఇన్‌స్పెక్టర్లనుని తదితర సిబ్బందిని మంజూరు చెయ్యాలని ప్రభుత్వం నిశ్చయించిందని మంత్రి వెల్లడించారు.

గీత పనివారికి స్థైతం కనీస వేతనాలు నిర్ణయించాలని నిశ్చయించడమైనదనీ, ఈ విషయమై అప్పుడే ప్రకటనచేయడింద, కూడా కార్మిక మంత్రి "కార్మిక ఉపాధి కల్పన" క్రింద రు. 1,04,94,000 "హామాలాన్ని నన్నులు" క్రింద రు 14,95,000 కోరుతూ ప్రతిపాదించిన పద్దులపై మాట్లాడుతూ వెల్లడించారు.

కనీస వేతనాల చట్టం క్రింద వ్యవసాయంతో సహా 14 రకాల ఉపాధులలో కనీస వేతనాలు నిర్ణయించినట్లు, మరో ఏడు ఉపాధి సాధనాలను—సినిమాలు, కుర్చీలు, బల్లలు మొదలైన కొయ్య వస్తువులు తయారుచేసే సంస్థలు, హోటళ్లు, రెస్టారెంట్లు, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ వర్క్సు షెడ్లు వగైరా— కనీస వేతనాల చట్టం క్రిందకు తెచ్చినట్లు శ్రీ గురుమూర్తి వివరించారు. కల్లు దుకాణాలను, చేనేత మగ్గాలను, తివాసీ నేతపరిశ్రమను, క్రయవిక్రయసంఘాలను, వినియోగదారుల సహకార బ్యాంకులను, హోటళ్లు, రెస్టారంట్లు, సినిమాలు, బ్యాంకులు మొదలైనవి కాక ఇతర దుకాణాలను, సంస్థలను స్థైతం ఈ జాబితాలో చేర్చాలని సంకల్పించినట్లు ఆయన చెప్పారు.

ప్రస్తుతం సమిష్టి పరిశీలన సంఘం ముందుఉన్న దుకాణాల, తదితర సంస్థల బిల్లు విషయం ప్రస్తావించి, ఈ బిల్లు ఇప్పుడు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులో ఉన్న చట్టాలను సమన్వయ పరచగలదనీ పనివారికి ప్రయోజనకరమైన మార్పులు కూడా దీనిలో కలవనీ శ్రీ గురుమూర్తి తెలియజేశారు.

"1964 సంవత్సరంలో రాష్ట్రం మొత్తం మీద 109 సమ్మెలు జరిగాయి. తత్ఫలితంగా మనూరు 5,20,250 పని రోజులు నష్టమయ్యాయి. వివిధ సంస్థలలో 3,665 మంది కార్మికులు తాత్కాలికంగా తొలగించబడ్డారు.

పారిశ్రామిక శాంతి తీర్మానం అమలు అవుతున్న తీరు తెన్నులను సమీక్షించేందుకు ఒకే ఉన్నత స్థాయి సంఘాన్ని, ప్రభుత్వరంగం సంస్థలకు సంబంధించిన కార్మిక విషయాలపై ప్రభుత్వానికిసలహాలు ఇచ్చేందుకు మరొక ఉన్నతాధికార సంఘాన్ని నియమించినట్లు, శ్రీ గురు మూర్తి చెప్పారు. అత్యవసర ఉత్పత్తి వ్యవహారాల సంఘాల కార్యకలాపాలను, 300 మంది, అంతకు మించి కార్మికులు కల పారిశ్రామిక సంస్థలలో ఏర్పాటు చేయబడిన వాడకం దారుల సహకార సంఘాల కార్యకలాపాలను కూడా ఆయన ప్రస్తావించారు. కార్మికసంక్షేమ కార్యక్రమాలను, ఫ్యాక్టరీల చట్టం, ప్రమాదాల పరిహారాల చట్టం వంటి వివిధ కార్మిక శాసనాలు అమలు జరుపుతున్న తీరు తెన్నులను కూడా ప్రస్తావించారు.

1965 జనవరి 1వ తేదినాటికిరాష్ట్రంలో 5773 ఫ్యాక్టరీలు ఉన్నాయి. 1964—65 ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో 603 కార్మిక సంఘాలు పని చేస్తున్నాయి. 1964 ఏప్రిల్ 1 వ తేదీనుంచి 1965 జనవరి 31వ తేదీ వరకు 92 కార్మిక సంఘాలు నమోదు చేయబడ్డాయి. 72 కార్మికసంఘాల రిజిస్ట్రేషన్ రద్దు చేయబడింది. మరణించిన కార్మికుల కుటుంబాలకు, లేదా కృతజ్ఞతాభావాన్ని కార్మికులకు చెల్లించే నిమిత్తం ప్రభుత్వ, వ్యక్తి, స్వామిక రంగాలకు చెందిన సంస్థలు 1964 సంవత్సరంలో కార్మికులనష్ట పరిహారం వ్యవహారాల కమీషనర్ వద్ద రు. 11,17,967 డిపాజిట్ చేశాయి. ఇందులో రు. 6,98,294 కార్మికుల కుటుంబాలకు చెల్లించటం జరిగింది.' అని శ్రీ గురుమూర్తి వివరించారు.

విశ్వవిద్యాలయ ఉద్యోగ సమాచార విభాగం, చేతివృత్తుల శిక్షణ వభకం, బహుమతుల వభకం వంటి వివిధవభకాలను కూడా మంత్రి ప్రస్తావించి, అవి సాధించిన ప్రగతిని మంత్రి సమీక్షించారు

పాఠ్యపుస్తకాలలో నెహ్రూ వీలునామా

న్యూఢిల్లీ, మార్చి 11: స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వీలునామాను, ఇంగ్లీషు, హిందీ, సోషల్ స్టడీస్ పాఠ్యపుస్తకాలల్లో ఉచితమైన విధంగా చేర్చటానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర విద్యామంత్రి శ్రీ చాగ్లా, శ్రీ కామత్‌కు నేడు లోక్‌సభలో ప్రశ్న పూర్వకంగా ఇచ్చిన జవాబులో తెలిపారు.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్, జాతీయ విద్యా పరిశోధక శిక్షణా సమితి ఈ పాఠ్యపుస్తకాలను రూపొందిస్తున్నాయని ఆయన చెప్పారు.

మణిపూర్ కల్లోల ప్రాంతం

—:o:—

ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11 : మణిపూర్‌లోని చూరాచందపూర్, టెంగ్నౌపాల్ సబ్ డివిజన్లను మార్చి ఒకటవ తేదీనుంచి పాక్షికాలు కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించినట్లు కేంద్ర రంగశాఖ ఉపమంత్రి శ్రీ జి. ఎస్. మిశ్రా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

నాగాద్రోహుల ముఠాలు అయుధాలతోను, మందుగుండు సామగ్రితోను, పాకిస్తాన్‌నుంచి తిరిగి వస్తున్నారనీ, నాగభూమిలో ప్రవేశించడానికి వారు మణిపూర్ భూభాగంలోనుంచే వెళ్ళవలసి వున్నదని విశ్వసనీయంగా తెలియరావడంవల్ల ఈ చర్యను తీసుకొనడం జరిగినదని ఆయన చెప్పారు.

శ్రీ మధూలిమాయే ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై శ్రీ మిశ్రా ఒక ప్రకటన చేస్తూ, పైన పేర్కొన్న రెండు సబ్ డివిజన్లతోపాటు జిరిబామ్ సబ్‌డివిజన్‌లో కూడా కొంతకాలంగా అత్యయిక పరిస్థితి వున్నదని అన్నారు.

హైదరాబాద్, మార్చి 11 : ద్రోణాచలం—దోర్నకల్ బ్రాంచి రైల్వేస్టేషనులో భీమలాపురం కరేపల్లి స్టేషన్లమధ్య ఉన్న హనుమత్ లెవల్‌క్రాసింగ్‌వద్ద ప్యాసింజరు ఒక ఎద్దుబండితో ఢీకొన్నందువల్ల అక్కడికక్కడే బండివాడు, ఎద్దు చనిపోయినవి. ఈ ప్రమాద కారణాల్ని వివరిస్తున్నారు.

న్యూఢిల్లీ, మార్చి 11: అఖిల భారత వ్యవసాయ పరిస్థితిని, అఖిలభారతవిద్యా పరిస్థితులను ఉద్దేశించిన అధికార తీర్మానం పరిశీలనకు నేడు రాజ్యసభ అనుమతించింది.

కైరాన్ హత్యకేసులో ముఖ్యమైన ఆచూకీలు

న్యూఢిల్లీ, మార్చి 11 : "కైరాన్ హత్య కేసులో దోషులజాడ తెలుసుకోవడానికి ఉపకరించే ముఖ్యమైన ఆచూకీలు కొన్ని పోలీసులకు లభించినట్టు" దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ హాథీ నేడు రాజ్యసభలో చెల్లడించారు.

(మిగత 5 వ పేజీలో)

విజయవాడ ఆస్పత్రి

అధికారులతో ముఖ్యమంత్రి సమాలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఇవ్వాళ మధ్యాహ్నం శాసనసభలోని ముఖ్యమంత్రి మంత్రిగదిలో ఆరోగ్యమంత్రి శ్రీ ఎన్. అర్. పైడిరాజు ప్రసాద్, ప్రభుత్వ పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి, వైద్యశాఖ డైరెక్టర్ శ్రీ పాల్ గార్లతో విజయవాడ ఆసుపత్రి సౌకర్యాలను గురించి నూతన ఆసుపత్రి నిర్మాణావకాశాలను గురించి సమాలోచనలు చేశారు.

ప్రభుత్వంగుణదలదగ్గర సేకరించిన 90 ఎకరాలపైచిల్లర స్థలములో 24 ఎకరాలు ఎంప్లాయీస్ స్టేట్ ఇన్‌స్యూరెన్స్ పథకం క్రింద లక్ష ఆసుపత్రి కట్టడానికి ఇచ్చింది. అక్కడ 50 పడకలకు వసతి ఏర్పరుస్తున్నారు. 100 పడకలవరకు అక్కడ వసతి పెంచే ఆలోచనలు ఉన్నాయి.

ప్రభుత్వం నగరమధ్యలో ఆసుపత్రి భవనాలను ఆసుపత్రికిచ్చి కొత్త స్థలములో 400—500 పడకలుగల ఆసుపత్రి నిర్మాణం చేస్తే బాగుంటుందేమో ఆ అధికారులతో వెంటనే సంప్రదింపులు జరపాలని ఈ సమావేశంలో అనుకొన్నారు. ప్రభుత్వానికి ఇప్పుడు ఉన్న ఆసుపత్రిలో 200 పడకలకు వసతి ఉన్నది. ఇదంతా ఎక్కడో ఒకచోటనే ఉంచేట్టయితే బాగుంటుందని పరిశీలించాలని అన్నారు.

విజయవాడ ఆసుపత్రి నాలుగైదువందల పడకలు కలదిగా రూపొందించాలనీ, ఉద్యోగి బీమా పథకం అధికారులతో సంప్రదింపులు తేలిన తర్వాత నిర్మాణం సన్నాహాలు జరుగుతాయని తెలుస్తున్నది.

ఈ విషయమై ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ వైద్యశాఖ పద్మ వర్గాలో ఒక ప్రకటన చేస్తారని భావించడం జరుగుతున్నది.

రైల్వే ప్రయాణీకులకు ఇతోధిక సౌకర్యాలు

అదనంగా కోటిరూపాయల కేటాయింపు: రైల్వే పద్దులకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 11

1965-66 సంవత్సర కాలంలో రైల్వే ప్రయాణీకులకు సౌకర్యాలు కలుగజేయడానికి కేటాయించిన సొమ్మును మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలకు పెంచినట్లు రైల్వే శాఖ సహాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు

1965—66 సంవత్సరానికి రైల్వే పద్దులు, గ్రాంటులపై జరిగిన చర్చకు డాక్టర్ రామ్ సుభాగ్ సమాధానమిస్తూ కేటాయించిన సొమ్ము సద్వినియోగం చేసుకోడానికి, ముఖ్యంగా మూడవ తరగతి ప్రయాణీకులకు ప్రయాణ సౌకర్యాల కల్పించడానికి కృషి చేయు గలమని వివరించారు.

సభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానాలు త్రోసివేసిన అనంతరం సభవారు పద్దులను ఆమోదించారు.

ధనుష్కోటి రైలు ప్రమాదం గురించి న్యాయ విచారణ జరిపించాలని ఒక ప్రతిపక్ష సభ్యుడు చేసిన సూచనను డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ అంగీకరించలేదు. ధనుష్కోటి ప్రమాదం గురించిన నివేదికను ప్రభుత్వం సభ ముందు ఉంచినదని, అంతకు మించి చేయడానికి ప్రభుత్వం సంకల్పించలేదని ఆయన తెల్పారు.

కొత్త రైల్వే మార్గాల నిర్మాణం గురించి చర్చ సమయంలో సభ్యులు చేసిన సూచనలను, వాటిని చతుర్థ ప్రణాళికలో చేర్చే విషయం రైల్వే శాఖ పరిశీలించ గలదని డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ సభవారికి హామీ ఇచ్చారు.

కాశ్మీర్, బిహార్, జమ్మూ—కాశ్మీర్, మధ్య ప్రదేశ్, అస్సాం, గుజరాత్, ఇతర ప్రాంతాలతో సహా వెనుకబడిన ప్రాంతాలలో సాధ్య మయినంత త్వరలో కొత్త రైలు మార్గాలు నెలకొల్పాలని సభ్యులు చేసిన సూచనలతో డాక్టర్ సింగ్ ఏకీభవించారు. కథువానుంచి జమ్మూ, రేసీ ప్రాంతాలకు రైలు మార్గం విస్తరించ చేయడానికి అప్పుడే రెండు పరిశీలనలు జరిగినవని చెప్పారు.

కాశ్మీర్ లోయలో రైలు మార్గం ఏర్పాటు చేయాలనే సూచనను కూడా ప్రభుత్వం పరిశీలించ గలదని చెప్పారు.

రైల్వే మంత్రులలో మార్పు జరుగుతున్నప్పటికీ షెడ్యూలు కులాలు, తెగల అభ్యర్థుల ఉద్యోగాల విషయంలో రైల్వే శాఖ పూర్వపు విధానం కొనసాగిస్తున్నదని రైల్వే శాఖ సహాయ మంత్రి వివరించారు.

దంతేవారా-భద్రాచలం రోడ్డు రైలు మార్గం నిర్మాణం

దంతేవారా నుంచి భద్రాచలం రోడ్డుకు (259 కిలో మీటర్లు) కొత్తగా బ్రాడ్ గేజి రైలు మార్గం నిర్మించే విషయంలో ఇంజనీరింగ్, మొదలయిన అంశాలపై పరిశీలనలు 1965 డిసెంబర్ నాటికి పూర్తి కాగలవని భావిస్తున్నట్లు రైల్వే శాఖ ఉప మంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

మైసూరు చందన సబ్బు

చర్మమును కాపాడుటలో దీనికి యిదియే సాటి !

**

ఆహ్లాదికరమైన యీ సబ్బుతయారీలో చందన తైలము మీ శరీర చర్మమును ఆరోగ్యముగా వుంచి, యువకి వర్ధస్సు నిచ్చును.

**

విచక్షణా పరులకు ప్రీతికరమైన సబ్బు !

మైసూరు గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు-12.

మైసూరు గవర్నమెంట్ శిల్పులు

అందాలకు అగ్రస్థానము

మైసూరు గవర్నమెంటు శిల్పులు-
ఎంతో మృదువైనవి
ఎంతో ఆకర్షణీయమైనవి
ఎంతో రంగుల పాందికి గలవి

అందరు వర్తకులు కోరుకొనదగు ఎంచుకొనవి.

మైసూరుగవర్నమెంట్ టాల్క్ పౌడరింగ్ ఫ్యాక్టరీ
మనిథోడీరోడ్ : : మైసూరు-4

బ్రాంచ్ స్టోర్స్ (1) గుప్తామార్కెట్ కెంపెగౌడ రోడ్ బెంగుళూరు 9. (2) మైసూరు శిల్పు షోరూమ్, 92, రాజా పేట మెయిన్ రోడ్, మైలాపూర్. మదరాసు 4

ముగ్ధ మనోహర పరిమళము

మైసూరు చందన తైలము

ఉత్తమమైనదని, శ్రేష్ఠతలో సాటిలేనిదని ప్రపంచ ఖ్యాతి నొందినది.

మైసూరు ప్రభుత్వ నీలు, లేబుల్ కలిగి ఒరిజినల్ కంటెయినర్లలోని అసలైన మైసూరు చందన తైలము గుర్తించి తీసికోండి.

* *
*

ది మైసూరు గవర్నమెంట్ శాండిల్ వుడ్ ఆయిల్ ఫ్యాక్టరీ.
మైసూరు.

తోటల, పొలముల వ్యవసాయమునకు శ్రేష్ఠమైన పరికరములు

ఉబుసుపోకకు పెంచే చిన్న తోటలకైనా జీవనాధారముకై పెంచే పొలములకైనా

మైసూర్ ఇంప్లిమెంట్స్ ఫ్యాక్టరీ

తయారుచేసే ఉత్తమజాతి పరికరములు మిక్కిలి కష్టమైన పనిని కూడా సులభము చేయగలవు మేలైన ఉక్కుతో ఎక్కువ కాలము మన్నికి గలిగి వుండేట్లు యివి శ్రద్ధగా తయారుచేయబడును లేయారు. కాఫీ, రబ్బరుతోటల పరికరములు కూడా తయారుచేసి సప్లయి చేయుచున్నారు

ది మైసూరు ఇంప్లిమెంట్స్ ఫ్యాక్టరీ
హాసన్ (మైసూరు స్టేట్)

గవర్నమెంట్ ఎలెక్ట్రిక్ ఫ్యాక్టరీ

మైసూరురోడ్ : : బెంగుళూరు-2

స్థాపితము 1934

*

ఉత్పత్తి చేయు పరికరములు :

(1) డిస్ట్రిబ్యూషన్, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు
(2) ట్రాన్స్‌మిషన్ లైన్ టవర్స్
(3) సైంటిఫిక్ సర్వేయింగ్ ఇన్‌స్ట్రుమెంట్స్
(4) ప్లాస్టిక్ ఇండస్ట్రియల్ వస్తువులు
(5) వీధి దీపాలకు ఫిట్టింగులు

GPF పోస్ట్ ఇన్సులేటర్స్

ప్రత్యేకమైన పరికరములు :

BS NEMA స్టాండర్డ్
11KV, 22 KV, 33 KV
NCK [illegible]

**

పూర్తి వివరములకు లిఖించుడు

[illegible] పోర్సిలిన్ ఫ్యాక్టరీ
బెంగుళూరు 12.

గుంటూరు పంచాంగము

శ్రీ క్రోధి సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు మాఘమాసం బహుళపక్షం దశమి 1965 సం॥ మార్చి 12 శుక్రవారం నక్షత్రం ఉత్తర తె. 3 23 వర్జ్యం: సా. 12-44 దుర్ముహూర్తం: రా. 11 48 నుండి 1-17 వరకు.

1965 సం॥ మార్చి 13 శనివారం మాఘ పౌర్ణమి: రా. 12-47; పుష్యమి: సా. 10-53 వర్జ్యం: రా. 6 16 నుండి 7-45 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకరోజుకి ముందరించి
వరవడి తుదిపేయుము తమ మనంబునెకగు దా
బొరులకు పని పేయకునికి
పరాయణము పరమ ధర్మపతిముంటెల్లప్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సంవత్సర పాల్గుణ శు॥ దశమి శుక్రవారం

వైద్యసౌకర్యాలు

—:o:—

పుష్టికరమైన ఆహారం లభించని మన దేశంలో వైద్య సౌకర్యాలు అధికంగా వుండడం ఎంతైనా అవసరం. మనది గ్రామ జనాభా అధికంగా గల దేశం గనుక కూడా గ్రామ సీమకు ఎక్కువగా వైద్య సదుపాయాలను సమకూర్చవలసి వున్నది. ఈ సదుపాయాలలోపం వల్లనే ఇంకా నాటు వైద్యం దేశమంతటా ఎక్కువగా వ్యాప్తిలో వున్నదేమో అనిపిస్తుంది. అయితే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి గుంటూరులో రాష్ట్ర వైద్య మహాసభను ప్రారంభిస్తూ ఇందుకు మరొక కారణం కూడా చెప్పారు. ఆధునిక వైద్యం ఎంతో ఖరీదైనది కావడం చేత నాటువైద్యం ఈ రోజుల్లో కూడా వ్యాప్తిలో వుంటున్నదేమో అన్నారు. అదికూడా కారణం కావచ్చు. కాని సామాన్య ప్రజలకు ఉచితంగాను, స్వల్ప వ్యయంతోను వైద్యం చేయుగల ప్రభుత్వ ఆసుపత్రులు వుండిగా ఈ నాటు వైద్యం వ్యాప్తికి ఆధునిక వైద్యం ఒకటేగాక ఇతర కారణాలు వుండి వుండాలి.

ఆ కారణాలను కూడా కొంతవరకు ఆరోగ్య మంత్రి గుంటూరు సమావేశ ప్రారంభోపన్యాసములో మరో విధంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆసుపత్రులు నిర్వహణ అసంతృప్తికరంగా ఉంటున్న మాట నిజం ఇప్పటి నుంచే కాదు; ఎప్పటినుంచో ఇవి ఈ విధంగా వుంటున్నాయి ఈ నిర్వహణలో గుంటూరు ఆసుపత్రి కొంత పేరు కూడా సంపాదించుకొన్నది ఈ విషయాన్ని గురించి మంత్రి చెప్పడంకన్నా వాటి నిర్వహణ ఎందువల్ల ఈ విధంగా వుంటున్నదో పరిశీలన చేయించి, సక్రమమైన ఏర్పాట్లను ప్రవేశపెట్టడం మంచిదిగా తోస్తుంది. అందుకు ఆరోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వంకూడా గట్టి పూనుకోవడం మంచిది.

గుంటూరు సభ సందర్భంలో ఆరోగ్య మంత్రి వైద్యులకు కొన్ని సముచితమైన సలహాలు ఇచ్చారు. ఆ సలహాలు బాగా ఆలోచించి ఇచ్చినటువంటివనడంలో సందేహం లేదు. ముఖ్యంగా డాక్టర్ కేశవార్ విషయమై వారు చెప్పిన మరికొన్ని వైద్యులు గుర్తుంచుకోవాలి. అందులో డా. కేశవార్ ఈ నిర్వహణలో గుంటూరు ఆసుపత్రి కొంత పేరు కూడా సంపాదించుకొన్నది ఈ విషయాన్ని గురించి మంత్రి చెప్పడంకన్నా వాటి నిర్వహణ ఎందువల్ల ఈ విధంగా వుంటున్నదో పరిశీలన చేయించి, సక్రమమైన ఏర్పాట్లను ప్రవేశపెట్టడం మంచిదిగా తోస్తుంది. అందుకు ఆరోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వంకూడా గట్టి పూనుకోవడం మంచిది.

గుంటూరు సభ సందర్భంలో ఆరోగ్య మంత్రి వైద్యులకు కొన్ని సముచితమైన సలహాలు ఇచ్చారు. ఆ సలహాలు బాగా ఆలోచించి ఇచ్చినటువంటివనడంలో సందేహం లేదు. ముఖ్యంగా డాక్టర్ కేశవార్ విషయమై వారు చెప్పిన మరికొన్ని వైద్యులు గుర్తుంచుకోవాలి. అందులో డా. కేశవార్

నిమ్న జాతులవారికి విద్యా సౌకర్యాలు

ముఖ్యమంత్రి సానుభూతి

("ఆంధ్రపత్రిక" వ్రతినిధి)

హైదరాబాదు, మార్చి 11: షెడ్యూల్డ్ కులాలు, జాతులవారు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారు, తమ సమస్యలను సామాన్య ప్రజాధికం సమస్యలతో తోడించి సమిష్టిగా పరిశీలించాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి హితవు చెప్పారు.

ఇటీవల ఇక్కడ గాంధిభవన్‌లో ఏర్పాటు అయిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాలు, జాతులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి సమస్యల వార్షిక మహాసభను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఈ సలహా ఇచ్చారు.

మహాసభకు అఖిల భారత హరిజన సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగం అధ్యక్షుడు శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షత వహించారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సీ. తిమ్మారెడ్డి, ఖాదీబోర్డు అధ్యక్షుడు శ్రీ వి. భగవంతరావు, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు వలువురు శాసన సభ్యులు, రాష్ట్రంలో పలు మూలలకు చెందిన సుమారు వెయ్యిమంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు.

సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న విద్యార్థి వసతి గృహం మేనేజర్ల సమావేశంలో ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తమ ప్రారంభోపన్యాసంలో షెడ్యూల్డ్ కులాలు, జాతుల వారికి ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారికి విద్యాసౌకర్యాలు కల్పించటం పట్ల తమ సానుభూతి వ్యక్తం చేశారు.

ఈ సౌకర్యాల నిమిత్తం బడ్జెట్‌లో చెప్పు కోదగ్గ మొత్తం కేటాయించబడిందనీ, షెడ్యూల్డ్ కులాల, జాతుల వారి ప్రతినిధులు తమ్ముళ్ళాలతో దేశసేవ చేయాలనీ ఆయన సలహా ఇచ్చారు.

—:o:—

నడింపల్లి రామభద్రరాజు ప్రమాణస్వీకారం

హైదరాబాదు, మార్చి 10: రాష్ట్ర శాసన సభకు అమలాపురం నియోజకవర్గం నుండి గతవారంలో జరిగిన ఉపఎన్నికలో నెగ్గిన సభ్యుడు శ్రీ నడింపల్లి రామభద్రరాజు నేడు శాసనసభ సభ్యుడుగా ప్రమాణస్వీకారం చేశారు.

సింహావలోకనం:

భాషా సమస్య: పార్టీవైఖరిలో మార్పు

శ్రీ ఇంద్రమల్ హోత్రా

ఉద్రిక్తమై ఉద్రిక్తతకు తావలమైన భాషాసమస్యపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ వైఖరిలోను మార్పు కనిపిస్తున్నది. వారం క్రితం పార్టీ వైఖరి ఏమిటో చెప్పలేకుండా పోయే వారం. ఇప్పుడు కాంగ్రెస్ కార్యవర్గం, రాష్ట్ర ముఖ్యమంత్రులు ఏకగ్రీవంగా ఆమోదించిన అభిప్రాయాల సారాంశాన్ని అంగీకరించడం వైపే కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ వైఖరి మొగ్గు చూపుతున్నది.

అధికార భాషా బిల్లాన్ని సవరించాలనే అభిప్రాయాన్ని బహిరంగంగా ప్రతిపాదించిన కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు తమ అభిప్రాయం మార్చుకున్నట్లు తెలుస్తున్నది. కొందరు మాత్రం తమ పట్టుదలను వీడకపోవచ్చునేమో కాని, చాలవరకు అందరూ పట్టు సడలిస్తున్నారు—త్రిభాషాపథకంలో భాగంగా హిందీ బోధనను దేశమంతటా వ్యాపింపజేయాలనే విశ్వాసాన్ని ధృఢతరం చేస్తుంది గనుక — అంగీకరించవచ్చుననే తోస్తుంది.

అంతే కాక కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో రాష్ట్రాలకు కోటా పద్ధతిని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనల్ని కలిగే పాపి ఎంతటిదో కూడ పార్లమెంటు సభ్యులు గ్రహించారు. కాని, యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ పరీక్షలు పద్నాలుగు జాతీయ భాషలలోను జరపాలనే ప్రతిపాదనలోని ప్రమాదాన్ని కాంగ్రెసు పార్లమెంటు సభ్యులింకా గ్రహించినట్లు లేదు. కాని, త్వరలోనే గ్రహించడం కష్టమేమీ కాదు.

ఏమైనా పరిస్థితులు అనుకూలంగా అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తను చేయదగిన విధానాన్ని నిర్ణయించుకొంటే, ప్రతిపక్షంలోని ఆలోచనపరులు సమ్మతిని కూడా సంపాదించవచ్చు. అతి తీవ్రవాదులైన ప్రతిద్వంద్వులు డి. ఎం. కె., లోహియా వర్గాల వారు విరోధించినా సరే.

అయితే ఇప్పటి అతి వైఖరి— కాని వైఖరికూడా— ముందున్నదానికంటే భిన్నంగా ఉండి ఉంటే మరింత వ్యంగ్యస్తికరంగా ఉండేది. కొన్ని వారాల క్రితం కాంగ్రెస్ నాయకత్వం ప్రతిష్ఠ కోల్పోవడమే కాక, ఆమయాయుల చిత్తస్థైర్యం కూడా కదిలిపోయింది. ఈ రెండు అవాంతరాలను తగ్గించడానికి కాంగ్రెస్‌లోని ఆలోచనపరులు ఏమీ చేయలేక పోయారు. అంతే కాక కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు భాషా సమస్యను వివేకంతో పరిష్కరించడానికి పూనుకోవడం వాయకులు సమస్యను గుర్తించి సమయానుగుణంగా ప్రవర్తించనందువల్ల గాని, అనుయాయులు సత్యం గుర్తించి ఒత్తిడి చేయడం వల్లగాని కాదని, పార్టీ ఏమీ చేయలేక విక్రమ్మా అయిపోయి, పద్ధమైపోయి, ఏదో విధంగా నిలవదొక్కుకుందామనే వాసన బలంతో చేస్తున్నవని అనే భావం ఇక్కడ అంతటా కలిగింది. మంచి పనిని చెడ్డగా ఆలోచించి, చెడ్డ పద్ధతిలో చేస్తున్నట్టు అనిపిస్తున్నది.

* * *

గడచిన మంగళవారం ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చలకు సమాధానమిచ్చినప్పుడు జరిగిన విషయాలు కాంగ్రెస్ పరిస్థితిని, ప్రభుత్వ పరిస్థితిని స్పష్టపరిచాయి. శ్రీ శాస్త్రి ప్రతి విషయం పై చెప్పిన సమాధానం, పరిపాటుకంగాను, సమంజసంగాను ఉంది. కాని, ఆయన పంకోర పడుతూ, అరకొర మనస్సుతో చెప్పడంవల్ల లోక్ సభ కాని, దేశంకాని, ఆయన సమాధానంలోని ఔచిత్యాన్ని, కార్యకారణ భావాన్ని గ్రహించలేక పోయాయి. శ్రీలి విషయానికి శత్రువు కావడమంటే ఇదే. అంతే విషయం మంచిదైనా వివరణ తీరు బాగా లేనందున శాస్త్రి ప్రభుత్వంపై దెబ్బతీసింది.

ఇలా జరగడం వల్ల ప్రతిపక్షంలోని కొన్ని వర్గాలవారు అన్యాయం ప్రవర్తించారనడాన్ని కాదనడం కాదు. ప్రతిపక్షంవారు సభా నాయకుని పట్ల చూపవలసిన మామూలు మర్యాద కూడ చూపక పోవడం వల్ల తమ అల్పత్వానికి, పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఒరగబెట్టేదేమీ లేదు. బహుశా ప్రతిపక్షాల వారు ఊరికే పోడవడం వల్లనే ప్రధాని శాస్త్రి గారు కూడ ప్రతిపక్షాల వారు గురించి కొంత నోరు జారారు. మామూలు పరిస్థితిలో అలా జారేవారు కారు. కాని, అంత చెప్పిన ప్రధాని, చెప్పిన దాన్ని విశ్వాసంతో, కచ్చితంగా చెప్పివుంటే మరొక వాతావరణమే నెలకొని ఉండేది.

శ్రీలి జాతి లేకపోతే విషయం వెనుతుండన్న దానికి ఒరిస్సా వ్యవహారం ఉదాహరణ ప్రాయం. ఆళరుకు ఒరిస్సాలో న్యాయమైన, సక్రమమైన పంగనే జరిగింది. శ్రీ బిజేన్ మిశ్రా పదవినుంచి నైదొలగినా దమకోండి. కాని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చేసిన జోక్యం, అవిశ్వాసం, మిత్రదనం రాజకీయాలపై దారుణ ఫలితాలు కలిగిచడం ఆలా ఉండగా, తమ రీతుకున్నవర్గ ప్రయోజనాన్ని, ప్రత్యేకతను పాడుచేశాయి. శ్రీ మిశ్రా, శ్రీ పట్నాయక్ విషయంలో మంత్రివర్గ ఉపసంఘం కేంద్ర దర్యాప్తు సంఘం నివేదికలను శ్రీ హెచ్. వి. కామత్ ఎంతో శ్రమకు కోర్చి బహిరంగం చేసిన తర్వాత కూడ, వాటిని "అహ్యమైనవి"గా ప్రభుత్వం భావించడం బహుశా పైన పేర్కొన్న పద్ధతి అనుసరిస్తుండడంవల్లనే నేమో.

ఒరిస్సాలో జరిగిందే పశ్చిమ బంగ రాష్ట్రంలో పంజాబులోను జరుగవచ్చు. దాస్ కమిషన్ నివేదిక తర్వాత శ్రీ కైరాన్ రాజీనామా ఇచ్చిన తర్వాత, పంతం బలం గల ముఖ్యమంత్రి ఉండడం ఉచితం కాదనే ఉద్దేశంతో శ్రీ కైరాన్ పట్టుకుబడి పెద్దగా గల పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాన్ని రద్దుచేయాలనే బలమైన వాదం బయలుదేరింది. శ్రీ శాస్త్రి అడపాదడపా కాంగ్రెస్ అధ్యక్షునికి ఈ విషయమై సలహాలిచ్చినా, ప్రదేశ్ కాంగ్రెసు సంఘం రద్దు కాలేదు. రాష్ట్రప్రభుత్వమూ, ప్రదేశ్ కాంగ్రెసు సంఘమూ పరాకరించి పనిచేయడంవలన పుష్టమైనా, ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ కాంగ్రెసు సంఘం రద్దును గురించి త్వరగా నిర్ణయం జరగాలని కోరుతున్నా, జరూరని ఎవరూ పట్టించుకోడమే లేదు. ప్రదేశ్ కాంగ్రెసు సంఘాన్ని ఆలస్యం రద్దు చేయడం జరుగుతుందనుకోండి— కాని, వాల అంతన్నమై విమర్శిత్రన తర్వాత.

పంజాబ్ విషయం చర్చిస్తున్నప్పుడు మరి రెండు అంశాలు చెప్పవలసి ఉంటుంది. పంజాబును శ్రీ రామ్‌కిషన్ కాదు పాలించేది, ఆయనను శ్రీ స్వర్ణసింగ్ ఆడిస్తున్నాడు— అని ఢిల్లీలో బలమైన వదంతులు వ్యాపించాయి. వీటికి కారణాలు లేవని చెప్పలేము. శ్రీ స్వర్ణసింగ్ విదేశాంగ వ్యవహారాలు పూర్తిగా తన శక్తియుక్తులను వినియోగించాలనే కారణంచేతనన్నా ఈ వ్యవహారం అంతంకావాలి.

రెండవది: మిట్టమధ్యాహ్నం నడిరోడ్డున కైరాన్ దారుణహత్య జరిగి వెంటనే, ఇంతవరకు దురంతం చేసిన దుర్మార్గులు ఆచూకీ దొరకకపోవడం విచారకరం. స్థానత్వం వచ్చిన తరువాత జరిగిన ఈ హీనమైన సంఘటనను గురించి దేశం పంజాబ్ పోలీసు కోరడం సహజం.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో.)

మన బెజవాడ

క్రీడల్లోనూ, గాథల్లోనూ అనేక రకాల నగరాల వర్ణనలున్నాయి. కాని మన బెజవాడకు సరిపోయే నగర వర్ణన ఎందుకూ కావరాదంటే ఆశ్చర్యపడుక్కర్లేదు. ఎందుకంటే ఇలాంటి నగర అనుభవం మనవూర్వీకులు ఎన్నడూ ఉండి ఉండదు. తూనాడుకూడా, ఇలాంటి నగరం ఎక్కడా ఉండదేమో అనికూడ అనిపిస్తుంది. అంత ప్రత్యేకత మన బెజవాడ నగరానికుంది. ఈ విషయంలో సందేహాలు అనవసరం.

పవిత్రమైన కృష్ణానది ఒడ్డున నిర్మితం అయింది మన బెజవాడ. కృష్ణానదిమాత్రం అంతా ఇంతా నదా? భారతదేశంలో ముఖ్యమైన తీవరులలో ఇదికూడ ఒకటి. ఈ మాటను పురస్కరించుకుని, దేశంలో అనేక మంది బెజవాడకు వెళితే, అక్కడ నదిలో స్నానం చేసి మోక్షాన్ని సాధించవచ్చునని, పాయంత్రం ఈ దివ్యనది గట్లెంబడి పోయిగా తనివి తీర విహరించవచ్చనీ ఆశపడుతారు. కాని

శ్రీ
ఆమంచర్ల గోపాలరావు

బెజవాడలో నది దరిచేరడమే మహా దుర్లభమైన కార్యం. ఒకవేళ ఎలాగోలాగు నదీ తీరానికి చేరినా, అక్కడ స్నానంచేయడంకూడ దుర్ఘటమైన కార్యమే. ఈ నగరానికి యాత్రికులు వస్తారనీ, వారికి సౌకర్యంగా నదీతీరానికి బాటలు ఏర్పరచాలనీ, అక్కడ యాత్రికులు కోరే వుణ్యస్నానాలకు తీరయిన మట్టాలను అమర్చాలనీ పూర్వపు ఏ మునిసిపాలిటీ ఆలోచించి పట్టులేదు. ఆ మాటకొస్తే బెజవాడ నగరం నిర్మితం అయినవాడు మునిసిపాలిటీలంటూ లేవేమో? ఎందుకంటే మహా పురాతనమైన నగరంకదా మన బెజవాడ.

ఒకవేళ ఎవరైనా యాత్రికుడు అన్న కష్టాలుపడి నదీతీరానికి చేరుకున్నాడనుకోండి. అలా వెళ్లి స్నానానికి నదిలోకి దిగినవాడు ఆ మరుక్షణంలోనే మోక్షానికి చేరుకోవచ్చు. కాని ఇలా తలచి తలచకముందే మోక్షానికి చేరుకోవడం సామాన్య ఆధునిక మానవుడు కోరడు. కృష్ణాస్నానంచేసి, మరోవంద సంవత్సరాలు బ్రతికి, తీరికగా మోక్షానికి వెళ్లగలందులకు వేటి మానవుడు అభిలషిస్తాడు. నిది ఎట్లయినా, బెజవాడ కృష్ణకూడ మోక్షానికి ఒక మార్గమే అని ఈ రోజులలోకూడ అప్పుడప్పుడూ విశ్వాసం అవుతూనే ఉంటుంది. ఇందుకు నీలుగా, ఇక్కడి మునిసిపాలిటీ వారుకాని మరెవ్వరూ కాని, కృష్ణ ఒడ్డున పరైన స్నానాలకు ఘట్టాలను నిర్మించలేదు.

పుణ్యం, మోక్షంకోరని యాత్రికులు బెజవాడ వదిలీరంలో పాయంత్రం పాయిగా విహరించవచ్చని, మదరాసు బీచిలోవలెనే ఇక్కడ కూడా తీరని ఆనందం అనుభవించవచ్చని, ఆపేక్షపడడం చాలా పంభవమే. అటువంటివారు గంపెడాశతో బెజవాడ కృష్ణతీరం చేరగానే, ఒక్క దిగిన పాతాళాన్ని పోతారు. నిరాశలు అనుకైన ప్రదేశాలు నీర్మాణలేని ఇక్కడ ఉండవుకదా, ఇక్కడ చిమ్మే దుర్గంధం మాత్రం, వచ్చినవారిని నీరసం ఆవరించి, పరకాన్ని పెక్కిరిస్తుంది. బెజవాడనగరంలోనే మరుగుదొడ్లు అంటూ ఉండవా అని, బెజవాడ పౌరులకు, యాత్రికులకుకూడా ఈ సందేహం కలిగి ఉండవచ్చు. ఇటువంటి మహా ప్రత్యేకత లోకం అంతటిలో కాని, కనీసం మన ఇండియాలోకాని, పదితీరాన్నుండే, మరి ఏ నగరానికీ లేదంటే అతియోశక్తి ఏమాత్రం లేదు.

ఒకవిధంగా బెజవాడ అసమానమైన నగరం అనే చెప్పాలి. ఇక్కడ రోడ్డంటం కనపించే జనానికి అది అంతా అంటూ ఉండదు. అది ఎల్లప్పుడూ ఒక తీరని ప్రవాహమే. ఈ ప్రవాహంలోపడ్డ మనిషికి ఏదైనా వస్తువు కొనుక్కోవలెనని తోచినా, ప్రక్కన్న కొట్లోకి వెళ్లడమే మహా దుస్సాధ్యమైపోతుంది. ఒక పెద్ద కుస్తీ చేసినంత పనవుతుంది. అటుతర్వాత ఆ అంగడిలోకూడ ఒక పెద్ద కుస్తీ. అంగడిలోకూడా జనం కిటకిటలాడి పోతూ ఉంటుంది. అటుతర్వాత ఆ వస్తువును కొనడం మరో కుస్తీ. అటుతర్వాత రోడ్డులోకి చేరడానికి మరో కుస్తీ. రోడ్డునుంచి బయటపడడం అన్నిన్నా పెద్ద కుస్తీ. ఇన్ని కుస్తీలుచేసి ఇంటికి చేరేసరికి, ఆ కొన్న వస్తువు అదేదో ఇంద్రజాలంలాగా మాయమై ఉంటుంది. మహా విచిత్రమైన నగరం బెజవాడ.

బెజవాడలో లోర్డులు పెద్దవి, రోడ్లు చిన్నవి. ఈ నగరంలో రోడ్లు ఇంత ఇరుకైనవైనా, వీటికి మహావగన లక్షరూపాయలు లేకపోలేదు. రోడ్లకు రెండువక్కలా మునిసిపాలిటీవారు కట్టించిన పేవ్‌మెంట్లున్నాయి. బహుశా, ఈ పేవ్‌మెంట్లను నిర్మించినప్పుడు, జనం వీటి మీదుగా నడవాలని, బండ్లు కార్లు రోడ్డుమీద నడవాలని మునిసిపాలిటీవారు ఉద్దేశించి ఉండవచ్చు. కాని ఆ మునిసిపాలిటీ ఈనాడు లేదుగా, ఎందుకంటే మెంబర్లు అప్పటికీ ఇప్పటికీ ఎన్నోసార్లు మారిపోయి వారు.

అందుచేతనే బాబోలు, ఈనాడు బెజవాడ పేవ్‌మెంట్లమీద జనం ఎవ్వరూ నడవరు. ఒకవేళ ఎవరైనా చట్టబద్ధంగా నడవాలి అని కోరి పేవ్‌మెంట్లమీద నడవాలన్నా వీలుకూడా ఉండదు. పేవ్‌మెంట్ల పొడుగూతా లెక్కలేని అంగళ్లు పరచి ఉంటాయి. బెజవాడలో కొట్లలో అంగళ్లకన్నా, ఈ పేవ్‌మెంటు అంగళ్లే ఎక్కువని అనిపిస్తుంది. మరి!

ఈ పేవ్‌మెంటు అంగళ్లలో కూరగాయలు మొదలు, ఎలకమందులవరకూ అన్నీ లభ్యం అవుతాయి. అంతేకాదు. అక్షన్లు, బాటరీలు, గారడీలు, అన్నింటినీ పర్యవేక్షలవుతం బెజవాడ పేవ్‌మెంట్లమీద చూడొచ్చు.

బెజవాడ పేవ్‌మెంటు అంగళ్లుచూస్తే, ఇటువంటి అంగళ్లకోసం, మునిసిపాలిటీవారు మార్కెట్టు, అంటూ ఏర్పాటుచేయలేదా, అని అనిపిస్తుంది. కాని వీటిని చూశాక ఈ నగరానికి మార్కెటుమాత్రం ఏమవసరం అని అనిపిస్తుందికూడ.

ఇన్నిన్ని చూపేరికి, ఒక ప్రబల సందేహం కలుగకమానదు. బెజవాడలో రోడ్లు ఎవరివి? పేవ్‌మెంట్లుమీద అంగళ్లను పెట్టుకునే వారివా? రోడ్లమధ్యనే లారీలు రిపేరు చేసుకునే స్థానంచుకొన్నవారివా? లేక అప్పుడప్పుడు రోడ్డు రోడ్డంతా గోతులు త్రవ్వి మాపాల పర్యంతం ఆ గోతులను అలాగే ఉంచే మునిసిపాలిటీ వారివా? ఇది మహా పేరాంతులుకుకూడ తీరే సందేహంకాదు.

కచ్-సింధ్ సరిహద్దు

న్యూఢిల్లీ, మార్చి 10: పాకిస్తానీయుల దుర్యత్నాల్ల కచ్—సింధు సరిహద్దులోని ప్రస్తుత వాస్తవ పరిస్థితిని మార్చే అవకాశం ప్రభుత్వం కలగనివ్వదని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్, కాంగ్రెస్ పార్లమెంటరీవర్గ స్థాయీసంఘ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

చిత్ర సమీక్ష:

రాజకుమార్

ఏదో ఒక సిద్ధాంతాన్ని ప్రబోధించటానికో, దేశచరిత్రలోని ఒక ఘట్టాన్ని నేటి తరాలకు కళ్ళకు కట్టినట్లుగా చూపటానికో లేకపోతే దేశ పరిస్థితులను చిత్రించటానికో, గాక, కేవలం జనానురంజకంగా సినిమా తియాలనే ఏకైక ఆశయంతో నిర్మించిన చిత్రం రాజకుమార్.

కథ మామూలే. చిత్రం మొదలుపెట్టిన పావుగంటలోనే కథ అదేనే తీరు, కథాంతం తెలిసిపోతుంది. కథనుబట్టి ఉపశీర్షికలుకూడ ఉపయోగించే ఒకానొక రాజ్యంలో ఉన్నత పదవిలో వుంటున్న నవాబ్ రాజ్యరాంక్షతో విదేశాలలో చదువుకొని తిరిగివచ్చిన రాజకుమార్‌ను వంచటానికి విశ్వప్రయత్నాలు చేయటం, రాజకుమార్ మారువేషాలలో తిరగటం, దమ్మడు ఆట కనిపెట్టడం, అతనికి అతని ఆట కట్టించటం వగైరా వగైరా ఘట్టాలు యింతలో పుష్కలంగా వున్నాయి. ఈ రాజ్యానికి పొమంత రాజ్యమైన ఒక ఆటవిక రాజకుమారిని రాజకుమార్ ప్రేమించి చక్కని డ్యూయెట్లు యింపైన వృత్తాలు—బృంద వృత్తాలు కూడా చేయటం యిందులో మెండుగా వున్నాయి.

చిత్రం మొదట్లో రాజకుమార్‌ను చంపటానికి ఉపయోగించిన తుపాకి, మధ్యలో ఆటవిక తెగ నాయకుల్ని వంచటానికి ఉపయోగించిన పిస్తోలు మొదలయిన వాటిని, చిత్రంలో రాజకుమార్‌కు, విద్రోహుని బృందాలు జరిగిన హైరాహైరీ (!) పోరాటంలో ఎందుకు ఉపయోగించలేదో చిత్రం తీసిన వారు చెప్పవలసింది. చిత్రంలో విద్రోహి వేరం ఖుజాబు చేయటానికి టేప్‌రికార్డరు కూడ ఉపయోగించటం జరిగింది!

ఎంత జానపద చిత్రమైనా, ఎంత ప్రజామరంజకం తీయదల్చుకొన్నా బుద్ధి వంటి సిరపిట్టు కొన్ని చేయకుండావుంటే బాగుండేది.

శంకర్ జైకిషన్ సంగీతం శర్మా సందంగా వినిపించేదిగా కమ్మగా వున్నది. వీరి పాటలకుతోడు నేత్రానందంగా చిత్రించిన ప్రకృతి దృశ్యాలు చక్కగా వున్నాయి.

వినిమాలు చూడటం కేవలం 3 గంటలో మూడున్నర గంటలో విపోదకాంక్షేపానికివినియోగించుకోవచ్చునుకొంటే యిది అందుకు సరిపోయిన చిత్రం.

19 రీళ్ళ కాలంలో నడిచే యీ రంగుల హిందీచిత్రం యీనెల తొమ్మిదో తేదీన విజయవాడలో శ్రీవినాయకలో చిత్రికా ప్రతినిధులకు చూపించారు.

వి. ఎస్.

—:o:—

మధ్య ప్రదేశ్‌లో బాలికలకు ఉచితవిద్య

ప్రభుత్వ నిర్ణయం

భోపాల్, మార్చి 9: వచ్చే జూలైనుంచి బాలికలకు హైయర్ సెకండరీవిద్య ఉచితం చెయ్యబోవటానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది. ఈ నిర్ణయంవల్ల స్త్రీ విద్యలోని వెనుకబడిన తనం నిర్మూలింపబడగలదని విద్యామంత్రి శ్రీ నరసింగరావుదీక్షిత్ శాసన సభలో చెప్పారు.

* * దినఫలం * *

12 3 1965 శుక్రవారం

ఈ సంవత్సరం 1886 పార్థివ నామ సం॥ 21 రోజు

మేషం

(అశ్వి భ॥ కు 1 పా)

ప్రతి వ్యవహారమూ మీరు ఆదర్శప్రాయంగా నెరవేర్చడానికి ప్రయత్నించడం వలన వృత్తి వ్యాపారాల్లో అవసరమైన క్రమము గురికాలి మార్పులు ఉన్నాయి. రాజకీయ వ్యవహారాల్లో కొంచెం శ్రమమీద అనుకూలత లభిస్తుంది. అశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం అనుకూలంగా ఉంటుంది.

వృషభం

(కృ 2 3. 4 పా. రోహి మృ 1 2 పా)

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇచ్చిన ప్రోత్సాహంతో ప్రారంభించిన వ్యవహారాలను ఇప్పుడు పూర్తి చేయగలరు. పొరపాటుతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. సంఘిక కార్యక్రమాల్లో వాద ప్రతివాదాలకు దిగడం మంచిది కాదు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

మిథునం

(మృ 3. 4పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3. పా)

మీరు స్వంతంగా చేసే వ్యాపారాల్లో కంటే భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. కుటుంబ కార్యక్రమాలు విరాటంకంగా నెరవేరతాయి. ఆర్ద్రా నక్షత్ర జాతకులు మాత్రం ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

(పునర్వ 4 పా పుష్య, శ్లేష)

రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఉద్యోగంలో యెవరితో విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. అనుకూలమైన వార్తలను వింటారు. శ్లేషా నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్త 1 పా)

వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేయడానికి అనుకూలమైన సమయం. ఉద్యోగంలో సిటివారితో గౌరవం లభిస్తుంది. కోర్టు వ్యవహారాల్లో యేర్పడిన చికాకులు తొలగి పోతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. పుబ్బా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కన్య:

(ఉత్త 2, 3, 4 పా, హస్త చిత్త 1, 2పా)

వ్యాపారంలో ప్రోత్సాహకరమైన సంఘటనలు జరుగుతాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలకు యేర్పడిన ఆటంకాలు ఇంకా తొలగక పోవచ్చును. వ్యాపార రీత్యా చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. ఉత్తరా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే ఉదయం బాగా ఉంటుంది.

తులా

(చిత్ర 3,4 పా. స్వాతి, విశా 1 2,3 పా)

వృత్తి వ్యాపారాల్లో కొన్ని ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయి గాని మీరు ధైర్యంగా వ్యవహరించడం వలన వాటిని అధిగమించి తగిన అభివృద్ధిని స్థాపించగలరు. కుటుంబ వ్యవహారాల్లో భారం పెరగగల మార్పులు ఉన్నాయి. స్వాతీనక్షత్ర జాతకులకు మాత్రం ఉదయం లాగా ఉండదు.

వృశ్చికం

(విశా 4 పా. అనూ, జ్యే)

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి అవకాశం లేదు. భాగస్వాములతో భేదాభిప్రాయాలు రావడం వలన కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు విరిచి పోవచ్చును. సంతానానికి అనారోగ్యం చేయవచ్చును. జ్యేష్ఠా నక్షత్ర జాతకులు ఉదయం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

ధనుస్సు:

(మూల, పూర్వా ఉత్త 1 పా)

ఏ వ్యవహారాన్ని పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు కాబట్టి వృత్

తెలంగాణా గ్రామోద్యోగుల పరిస్థితులు బాగుచెయ్యాలి

రివెన్యూ ఎక్సైజ్ పద్దులపై చర్చ సందర్భంగా శాసనసభలో సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10 : తెలంగాణాలో గ్రామోద్యోగుల పరిస్థితిని మెరుగు చెయ్యడానికి అవ్యితమైన చర్య తీసుకోవాలని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రామచంద్రరావు దేశపాండే ఈవేళ శాసనసభలో రెవెన్యూ, ఎక్సైజ్ పద్దులపై జరిగిన రెండవనాటి చర్చ సందర్భంగా సూచించారు.

1968 దాకా గ్రామోద్యోగుల వేతనాలు పెంచ వీలులేదని రెవెన్యూమంత్రి చెప్పారని, ధరలు అధికంగా పెరిగిన ఈరోజులలో అంతవరకూ జీతాలు పెంచబోమంటే గ్రామోద్యోగులు ఇబ్బందిపడతారని కూడా ఆయన అన్నారు.

శ్రీ పోతుల గున్నయ్య (కాంగ్రెసు) :"రెవిన్యూశాఖ ప్రజలకు తల్లి వంటిది. రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రు నివలె తండ్రి వంటివారు. మనకు కావలసింది రామరాజ్యం. ప్రజల కష్టాలు ఆలోచించి పాలించాలి. బంజరు భూములు 20 లక్షల ఎకరాలు ఉన్నాయి. త్వరగా ఈ సమస్య పరిష్కరించేసి పేదలకు భూములు ఇప్పించాలి, 1100 మంది గ్రామోద్యోగులను బర్తరఫ్ చేశారని అంటున్నారు. వీళ్లెవరంతమందికి మళ్లీ ఉద్యోగాలు ఇప్పించాలి."

శ్రీ బి. రాములు (కాంగ్రెసు) : కల్లు దుకాణాల చేంపాటలు మానివేసి, లైసెన్సులు ఇవ్వాలి. గీత సహకార సంఘాలకు అప్పులు ఇవ్వడానికి రు. 5 లక్షలు కేటాయించారు. కల్లు సంఘాలకు అప్పులేమిటి అనే దృష్టితో సహకారశాఖవారు అప్పులు సరిగా ఇవ్వడం లేదు. ఆ యా ప్రాంతాలలో స్థానికులకు చెట్లు ఇవ్వకుండా బయటవారికి ఇవ్వరాదు. ఉద్యోగుల అంతస్థునుబట్టి అమలులో ఉన్న మామూళ్లు ఆపుచేయించాలి.':

శ్రీ జి. చిన్నవెంకన్న (స్వతంత్ర) : 'లోటు బడ్జెట్ పెట్టడం సత్సాంప్రదాయంకాదు. విందాల పన్ను పెంచితే పేదలపైనే పడుతుంది. అందువల్ల పెంచరాదు. తీపికల్లు మధ్యాహ్నం రెండోగంటదాకా దుకాణాలకు రావడంలేదు. ఆరుగంటలదాకా కాలం పెంచితే వేరే కొత్తపన్నులు వేయనవసరం ఉండదు. ఎక్సైజ్ సిబ్బందిలో ఉన్న అవినీతి నిరిమూలించాలి. పన్నుల వసూలులో మూడురోజుల వ్యవధి ఇచ్చి జప్తుచెయ్యాలి. అదాయాన్నిబట్టి ఒక క్రమపద్ధతిన పన్నువేస్తే పేదలకు భారం తగ్గుతుంది."

శ్రీ రామగోపాలరెడ్డి (నేషనల్ డెమొక్రాట్) : "సంస్కరణల పేరిట ప్రభుత్వం భూమి వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది. పురాణం చెప్పే శాస్త్రులుగారు కూర్చునే చిన్నచాపంత భూమి చివరకు మిగిల్చేట్లు ఉన్నారు. 5 కోట్ల పశువులు మన రాష్ట్రంలో ఉన్నాయి. నూటికి అరుదుంచి పదివరకు నాటి సంతతి పెరుగుతున్నది. మరి నాటి మేతకు మొత్తం భూమిలో పదవవంతు కేటాయిస్తే సరిపోదు. నోరులేని మూగ జీవాల ఆకలి సంగతి చెప్పేవారు ఎవరు, ప్రభుత్వం శ్రద్ధవహించకపోతే ? దాదాపు రు. 5 కోట్లు రైతులనుంచి అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారు. అధికోత్పత్తి కావాలంటే రెండేళ్లపాటు ఈ వసూలు నిలుపుదల చేయడం అవసరం."

శ్రీ సుల్తాన్‌సాలా ఉద్దీన్ ఒవైసీ (మజ్లిస్): "తెలంగాణాలో కూడా ఆంధ్రలోవలె మద్య నిషేధం అమలుచెయ్యాలి. రాజధానిలో అక్రమంగా అమ్ముతున్న కల్లు దుకాణాలను ఎత్తివేయించాలి. గోల్కొండ దగ్గరనుండి తొలగించిన మాజీ సైనికులకు పునరావాస సౌకర్యాలు సత్వరం కల్పించాలి."

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి (కమ్యూనిస్టు) : దొంగసారా వంటకం ఆపుచేయించాలి. అధికారులలో ప్రబలిన అవినీతిని పోగొట్టాలి. మద్యనిషేధాన్ని రద్దుచేస్తే అధిక పన్నులు వేయనవసరం ఉండదు. అబ్కారీ కాంట్రాక్టర్లు రు. 7 కోట్లుదాకా బకాయిలు చెల్లించాలి. మరి ప్రభుత్వం అజ్మాయిషీ, అదుపు ఏమైనట్లు ? రు. 10 భూమిశిస్తు చెల్లించే రైతులనుంచి, శిస్తు చెల్లించకపోతే జప్తు చేసే ప్రభుత్వం, కోట్ల కొద్దీ బకాయిలు గలవారిపై గట్టిచర్య ఎందుకు తీసుకోదు అని అడుగుతున్నాను."

అంతటితో సభ సాయంత్రం నాలుగు గంటలకు వాయిదాపడింది.

జయలక్ష్మీ యాత్రా స్పెషల్
రాజమండ్రి. స్థాపితం: 1937)
ప్రథమ జ్యోతి దర్శనమునకు బదరీ,
ఉత్తర దేశ యాత్ర
బదరీ—కాశ్మీర్—ద్వారకలతో
25-4-65 న
రాజమండ్రి నుంచి బయలుదేరును.
వివరములకు: కె. ఎల్. ఎన్. శాస్త్రి,
నీతంపేట, రాజమండ్రి.

హైదరాబాద్, విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, మదరాసు, మైసూరు, బెంగుళూరు ప్రజలకు పిలుపునసరించి పర్యటన కార్యక్రమము

ప్రజల్ని కన్సల్టు కండి
కవిరాజ పండిత దుర్గాదత్తశర్మ
వైద్య వాచస్పతిని సంప్రదించండి.

హైదరాబాద్ : 10 మార్చి (ఉ. 10 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటిరోడ్. ఫోన్: 3340.

విజయవాడ : 11 మార్చి (ఉ. 9 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) వెల్‌కంహోటల్, సుమతిబిల్డింగ్స్, గాంధీ నగర్. ఫోన్ : 286.

మచిలీపట్నం : 12 మార్చి (ఉ. 7—30 నుండి మ. 1 వరకు) ఇంద్ర భవన్ హోటల్. ఫోన్ : 16.

ఏలూరు : 12 మార్చి (మ. 3 నుండి సా. 6 వరకు) వసంత్ మహల్ లాడ్జి. ఫోన్ : 90—ఎ.

రాజమండ్రి : 13 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) కాంతివిహార్. ఫోన్ : 22—ఎ.

గుంటూరు : 14 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్‌రోడ్. ఫోన్ : 181.

నెల్లూరు : 15 మార్చి (ఉ. 7—30 నుండి మ. 1 వరకు) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్ : 100.

మద్రాసు : 15 మార్చి (సా. 4 నుండి 7 వరకు) 16 మార్చి (ఉ. 7 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) ఉడ్‌లాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్. మైలాపూర్. ఫోన్ : 86461.

మైసూరు : 27 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) ఇంద్రభవన్ హోటల్, ధన్వంతరి రోడ్. ఫోన్ : 590.

బెంగుళూరు : 28 మార్చి (7—30 నుండి మ. 1 వరకు సా. 4 నుండి 7 వరకు) 29 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) మద్రాస్ ఉడ్‌లాండ్స్ హోటల్. 5 సంపంగిటాంక్ రోడ్. ఫోన్ : 2161.

"క్షణం కూడా ఆలస్యము కాకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేయుదురు. పై కార్యక్రమము గురించుచూపి వారి గొప్ప వైద్య సలహాలను పొందండి."

* గుండెజబ్బులు * మతిభ్రమ * భగందరములు దవుర్బల్యము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణశయవ్యాధులు * అతిమూత్రము * మూలశంఖ విషరక్తములు * శ్వేతకుష్ఠ * నడుమునొప్పులు. యింకా అనేక దీర్ఘమైన, మొండి రోగములు.

KALPA PHARMACY,
NAVARATNA CHOWK,
JULLUNDUR CITY
(EAST PUNJAB)
Phone: 2401. Gram: 'Kalpaphar



మీ జాతరంలో ప్రమాదాలున్నాయి
టైర్‌సోల్స్ రీట్రెడ్లను ఉపయోగించమని మీకు నా సలహా !
జారుటను నివారించి, క్షేమంగా నిక్కచ్చిగా ఆగండి.
స్టేన్‌టైర్
అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

వృద్ధ ప్రేమికుని ఆత్మహత్య

లండన్, మార్చి 11: తన ప్రియురాలికన్నా తన వయస్సు పైబడుతున్నదన్న భయంతో 82 సంవత్సరాల వృద్ధ ప్రేమికుడు ఆత్మ హత్య చేసుకున్న ఉదంతం ఇక్కడ తెలియవచ్చింది.

ఈ వృద్ధుడు విషంతాగి ఆత్మహత్య చేసుకున్నట్టు శవపరీక్ష అధికారి శ్రీరాయ్‌హిల్ పేర్కొంటూ, 82 సంవత్సరాల వృద్ధాప్యంలో కూడా ప్రణయ కలాపాలు విషాద పరిణామాలకు దారి తీయటం ఆశ్చర్య కరమని చెప్పారు.

కేశవ్‌సింగ్‌కు జైలుశిక్ష

ఖాయపరుస్తూ యు. పి. హైకోర్టు తీర్పు

అలహాబాద్, మార్చి 11: సభా హక్కుల ఉల్లంఘన నేరానికి ఒక వ్యక్తిని శిక్షించే అధికారం ఉత్తర ప్రదేశ్ శాసన సభకు కలదని అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నిన్న పేర్కొన్నది.

సభా హక్కుల ఉల్లంఘన నేరానికి ఉత్తర ప్రదేశ్ శాసన సభ తనకు విధించిన ఏడు రోజుల జైలు శిక్షపై మాజీ గోరఖ్‌పూర్ సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కేశవదేవ్‌సింగ్ పెట్టుకున్న "హెబియస్ కార్పస్" పిటిషన్‌పై హైకోర్టు డివిజన్ బెంచి రూలింగ్ ఇచ్చింది.

రాజ్యాంగం 194 (3) అధికరణకు అనుసరించి కామన్స్ సభలో వలెనే సభా హక్కుల ఉల్లంఘన నేరానికి శిక్షించే అధికారం శాసన సభకు కలదని న్యాయమూర్తులు శ్రీ తిక్రు, శ్రీ జి. సి. మాథుర్‌లు పేర్కొన్నారు.

పిటిషనర్‌లు నిర్బంధంలో ఉండడం రాజ్యాంగం 22(2) అధికరణకు విరుద్ధం కాదని హైకోర్టు పేర్కొన్నది.

ఈ తీర్పు సమనరించి మిగిలిన శిక్షాకాలాన్ని అనుభవించ వలసిందిగా ఆదేశించింది.

శాసన సభ్యుని గౌరవానికి భంగం కలిగించే కరపత్రాలను పంచి పెట్టడం ద్వారా సభా హక్కులను ఉల్లంఘించిన నేరానికి పిటిషనర్ కేశవ్‌సింగ్‌ను యు. పి. శాసనసభ మార్షల్ గత సంవత్సరం మార్చి 13 వ తేదీన అరెస్టు చేసి సభలో హాజరుపరచారు.

ముఖ్య మంత్రి శ్రీమతి సుచేతా కృపలాని సూచనపై సభా హక్కులు నేరానికి కేశవ్ సింగ్‌కు ఏడు రోజులు జైలు శిక్ష విధిస్తూ సభ తీర్మానం ఆమోదించింది.

భద్రాచలం వద్ద వంతెన ప్రారంభం

శ్రీరామనవమికి రెండు రోజులు ముందు

కొత్తగూడెం, మార్చి 9 : భద్రాచలం వద్ద గోదావరిపై నిర్మిస్తున్న వంతెనకు శ్రీరామనవమి ఉత్సవానికి రెండు రోజుల ముందు—ఏప్రిల్ 8 వ తేదీన—ప్రారంభోత్సవం జరుగుతుందని నేడిక్కడ అధికార పూర్వకంగా తెలిసింది. ఈ వంతెనకు అరవై లక్షల రూపాయలు ఖర్చు అయింది.

శ్రీరామనవమి ఉత్సవ సమయంలో నడవి వెళ్లేవారిని మాత్రం ఈ వంతెనపై వెళ్లనిస్తారు.

డాక్టర్ జోగారావు మృతి

కాకినాడ, మార్చి 11 : ప్రముఖ శస్త్రవైద్యుడు, రంగరాయ వైద్యకళాశాల పాలక వర్గం సభ్యుడు అయిన డాక్టర్ ఇనటూరి జోగారావు నేడిక్కడ తన 63 వ ఏట హృద్రోగంతో మరణించారు.

ఆయనకు తల్లీ, భార్య, ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమారులు వున్నారు.

శ్రీ జోగారావు కన్నుమూశారన్న వార్త వినగానే రంగరాయ వైద్యకళాశాలను, పెద్దాస్పత్రి వైద్యసంస్థలను, టౌన్‌హాల్‌ను సంతాప సూచకంగా మూసివేశారు.

మిత్రులు, అభిమానులు పెక్కుమంది వెళ్ళి శ్రీ జోగారావుకు తుది అంతిమ శ్రద్ధాంజలి అర్పించారు. (స్వ. వి.)

ఇజ్రాయిల్‌ను గుర్తిస్తే పశ్చిమ జర్మనీ ఆస్తులు స్వాధీనం

నాసర్ హెచ్చరిక

కైరో, మార్చి 11 : పశ్చిమ జర్మనీ ఇజ్రాయిల్‌ను గుర్తించిన పక్షంలో, తాము తూర్పు జర్మనీని గుర్తించగలమనీ, ఈజిప్టులోని పశ్చిమ జర్మనీ ఆస్తులన్నిటినీ స్వాధీనపరుచుకోగలమనీ ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నిన్న రాత్రి హెచ్చరిక చేశారు.

బాన్ నుండి అరబ్ రాజ్యాల రాయబారులను ఉపసంహరించుకోవాలని అరబ్ దేశాల అధినేతల ప్రతినిధులు నిన్నటి సమావేశంలో సిఫార్సు చేసినట్టు నాసర్ పేర్కొన్నారు.

వచ్చే ఆదివారంనాడు కైరోలో అరబ్ రాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశం జరగనున్నదనీ, ఆ సందర్భంలో పై సూచనతో సహా నాలుగు తీర్మానాలను ప్రవేశపెట్టనున్నామనీ ఆయన అన్నారు.

ఇజ్రాయిల్‌తో దౌత్య సంబంధాల ఏర్పాటుకు పశ్చిమ జర్మనీ నిర్ణయంపై చర్చించే నిమిత్తం అరబ్ రాజ్యాల ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమైనారు.

ఈ నిర్ణయాన్ని కొనసాగించే పక్షంలో దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకోగలమని పశ్చిమ జర్మనీకి హెచ్చరిక చేయవలసిందిగా ఈ సమావేశం సిఫార్సు చేసింది.

అధ్యక్షుడు నాసర్ తమ ప్రకటనలో ఇంకా యిలా అన్నారు:—"ఎట్టి రాజకీయ సవాలునైనా అరబ్ రాజ్యాలు ఎదుర్కోగలవు. అరబ్ రాజ్యాల ప్రతినిధుల సమావేశం సిఫార్సులకు మించి మరికొన్ని చర్యలు ఐక్య అరబ్ రిపబ్లిక్ తైకొనగలదు.

"పశ్చిమజర్మనీ ఇజ్రాయిల్‌ను గుర్తిస్తే మేము తూర్పుజర్మనీని గుర్తిస్తాము. జర్మనీ విద్యాసంస్థలను, తదితర ఆస్తిపాస్తులన్నిటిని స్వాధీనపరచుకొంటాము.

"పశ్చిమజర్మనీ వ్యాపారంలో 30 శాతం అరబ్ దేశాలతో ఉన్నది. అరబ్ దేశాలు బాయ్‌కాట్‌కు సంకల్పించే పక్షంలో పశ్చిమ జర్మనీ ఆ వ్యాపారాన్ని కోల్పోవలసి వస్తుంది.

"పశ్చిమ జర్మనీ సామ్రాజ్యవాద దేశం అని తేలింది. ఆ దేశాన్ని మేము శిక్షించాలని సంకల్పించాము."

బాన్‌లోని తమ రాయబారిని సమాలోచనలకై ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం నిన్న పిలవనంపింది.

కైరాన్ హత్యకేసులో ముఖ్యమైన ఆచూకీలు

(వ పేజీ తరువాయి)

ఈ కేసు దర్యాప్తులో పంజాబ్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా సహాయం చేస్తున్నదనీ, రాష్ట్ర అధికారపరిధిలోని శాంతి భద్రతలకు సంబంధించిన వ్యవహారాన్ని, కేంద్రం చేపట్టడం యుక్తం కాదనీ ఆయన వివరించారు. రాజ్యాంగంరీత్యా కూడా అది సాధ్యపడదని ఆయన అన్నారు.

హత్యకు రాజకీయ ప్రేరణలు ఉండే అవకాశం లేదని దర్యాప్తు ప్రథమదశలోనే పంజాబ్ రాష్ట్ర అంతరంగికశాఖ కానీ, రాష్ట్ర పోలీసు అధికారులు కాని ప్రకటించలేదని ఆయన అన్నారు.

దర్యాప్తు ఏ దశలోను అనివార్యమైన సందర్భాలలో జాప్యం చేయలేదనీ, సాధ్యమనిపించే అంశం దేనినీ అలక్ష్యం చేయలేదనీ శ్రీ పాఠీ అన్నారు.

ఈ దర్యాప్తు సందర్భంలో 7 వేలమందిని ప్రశ్నించడం జరిగిందనీ, అనుమానాస్పదులైన వేలాదిమంది వ్యక్తుల, 4600 మోటారుకార్ల రాకపోకలను విచారించడం జరిగిందని ఆయన అన్నారు.

ఢిల్లీలోని పోలీసు ఉన్నతాధికారులు, సి. బి. ఐ. అధికారులు పంజాబ్ పోలీసులకు తోడ్పడుతున్నారనీ, దర్యాప్తు జరుపుతున్న వివిధ బృందాల కార్యకలాపాలను సమన్వయపరచడం జరుగుతున్నదనీ ఆయనవివరించారు.

ఈరకం కేసులో దర్యాప్తు మదీర్ఘమైనదిగా ఉండడం తరచుగా జరుగుతుందనీ, లభించిన సమాచారమంతటినీ గాలించి ఉపయోగకరమైన వాటిని మాత్రమే చేపట్టవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

హత్య జరిగిన రోజున వేరవరిశోధనా నిపుణులు కలకత్తానుండి అక్కడికి చేరుకోవడంలో జాప్యం జరగలేదని, శ్రీ ఆర్. పి. సిన్హా ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ పాఠీ అన్నారు.

హత్య జరిగిన ప్రదేశానికి 16 మైళ్ల దూరంలో పాంతకులు వదిలి వెళ్ళారని పత్రికలలో ప్రచురితమైన వార్తను గురించి ప్రశ్నించగా కేవలం "ఊహామాత్రమైన విషయాలను చర్చించడం సాధ్యపడదని మంత్రి అన్నారు.

స్నేహితులకు నమస్కారాలు!
మీ ఫిలిప్స్ రేడియో డీలరుని నేను!



ఫిలిప్స్
ట్రాన్సిస్టర్ ఫిలెట్టినా
అతి తక్కువ ధరలో అన్ని వేవులతో
ట్రాన్సిస్టర్ సెట్!

దీని కొన్ని విశిష్టమైన నోవోసోనిక్ లక్షణాలు:
■ సులభమైన ట్యూనింగుకు నిడివిగా పొడుగైన డయలు ధర్మామీటరు ట్యూనింగ్ అమరిక.
■ అతి తక్కువ బ్యాటరీ ఖర్చుకుగాను ప్రత్యేకంగా విధానింపబడినది — ఒక గంటవింటే ఖర్చు 1½ పైసా మాత్రమే.
■ విశిష్టమైన వాల్యూముకు హై ఇంపీడెన్స్ లౌడ్‌స్పీకర్.
ఎంతటి స్వర విశిష్టత! ఎంత మంచి పెట్టుబడి!

మీ ఫిలిప్స్ రేడియో డీలరును అడగండి
సరియైన రేడియో పెట్టెను తీసుకొని మంచి ప్రతిఫలాన్ని పొందడానికి ఇతడు మీ కెప్పుడూ సహకరించడానికి అనుమతిస్తాడు. ప్రతి ఫిలిప్స్ డీలరుపద్ద ఫిలిప్స్ ఫ్యాక్టరీలో తర్ఫీదుపొందిన శాస్త్రజ్ఞులుంటారు. నమ్మకమైన ఫిలిప్స్ విడిభాగాలను అమ్ముతారు.

మోడలు : బి2సిఎ 29టి
6 ట్రాన్సిస్టర్లు, 2 డయోడులు;
2 వేవు బ్యాండులు, 9 వో బ్యాటరీ,
వెల : రూ. 278/— లు
ఎక్‌టైక్ సంకంతో (ఇతర పన్నులదనము)

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో
PHILIPS
విశిష్టమైన శబ్దగ్రహణానికి ఫిలిప్స్ అంటెన్నా అదర్శమైన ఔట్ డోర్ ఏరియల్
అధికారం పొందిన ఫిలిప్స్ రేడియో వర్తకులు ఆంధ్ర

చంద్రమోహన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, కడప
సినీ ఆర్ట్ ఎంటర్‌ప్రైజెస్, రేడియో డీలర్లు, మదనపల్లి
సిటీ ఎంపోరియం, రేడియో డీలర్లు, రాష్ట్రపతి రోడ్డు, తణుకు (ప. గో. జిల్లా)
సిటీ ఎంపోరియం, పజార్‌పేట, స్టేషన్ రోడ్డు, ఏలూరు (ప. గో. జిల్లా)
కే. యస్. కోసిగి అండ్ సన్స్, చౌక్ బజార్, కర్నూలు
హామదరన్ ఆటో స్టోర్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ
నేషనల్ సౌండ్ ఇంజనీరింగ్ వర్క్స్, మెయిన్ రోడ్డు, కాకినాడ
సాయినాథన్ అండ్ కో, ట్రంక్ రోడ్డు, నెల్లూరు
వాసవి జనరల్ స్టోర్సు, పోస్టు బాక్సు నెం. 22, తిమ్మంచర్ల (పి. ఒ.) గుంతకల్లు
విజయ అండ్ కో, మెయిన్ రోడ్డు, గుంటూరు
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్డు, విశాఖపట్నం

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్‌వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్‌లో విటమిన్ బి కాంప్లెక్స్ మరియు అనేక గ్లయిసరో ఫాస్ఫేట్‌లు గలవు...అవి మీ కుటుంబమును దారుఢ్యముగా, సరదాగా, ఆరోగ్యముగా నుంచును. ఇంట్లో ఫోస్‌ఫోమిన్‌తో, అలసట, అయాసము ఇంక ఎంతమాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి నిచ్చును. ఆకలిని అధికము చేయును. సహనశక్తిని పెంపొందించును, మరియు శరీరముయొక్క నిరోధక శక్తిని ఎక్కువ చేయును. కుటుంబముతో, అంతా ఫోస్‌ఫోమిన్‌తో ఆరోగ్యమును పొందుదురు — అది ఆకుపచ్చ పండు రుచిగల విటమిన్ టానిక్.

SQUIBB A century of experience builds faith
SARABHAI CHEMICALS
Shilpi SC 43A Tel

కొత్తగూడెం థర్మల్ కేంద్రం ప్రథమదశ నిర్మాణం

వచ్చేసంవత్సరం జూన్ నాటికి పూర్తి కాగలదని అధికార ప్రతినిధి ప్రకటన

కొత్తగూడెం, మార్చి 11 : 120 మెగావాట్ల విద్యుదుత్పాదనా పాటవంతుల కొత్తగూడెం థర్మల్ కేంద్రం ప్రథమ దశ నిర్మాణం వచ్చే సంవత్సరం జూన్ నెల నాటికి పూర్తి కాగలదని అధికార ప్రతినిధి ఆ ప్రాజెక్టును సందర్శించడానికి వచ్చిన జర్నలిస్టుల బృందానికి చెప్పారు.

రెండవదశ నిర్మాణం 1967 నాటికి పూర్తయ్యేసరికి ఈ కేంద్రం 240 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగలదు.

ఈ విద్యుదుత్పాదనా కేంద్రాన్ని జపాన్ తోడ్పాటుతో నిర్మిస్తున్నారు. 17 మంది జపాన్ నిపుణులు ఇక్కడ పని చేస్తున్నారు. ఈ కేంద్రానికి అవసరమైన యంత్రాలను పరికరా లన్నిటిని జపాన్ సరఫరా చేస్తున్నది. నిర్మాణాన్ని ముగించేందుకై మరి 80 మంది జపాన్ నిపుణులు త్వరలో ఇక్కడికి రానున్నారు.

ఈ విద్యుచ్ఛక్తి కేంద్రానికి అవసరమైన నీటిని 3 కోట్ల 20 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న కిన్నెరసాని ప్రాజెక్టునుండి సరఫరా చేస్తారు. కిన్నెరసాని నదిపై నిర్మిస్తున్న రిజర్వాయర్‌నుండి రోజుకు నాలుగు కోట్ల 60 లక్షల గ్యాలన్ల నీరు సరఫరాకాగలదు. మరి 50 లక్షల గ్యాలన్ల నీరు ఎరువుల ఫ్యాక్టరీకి సరఫరా కాగలదు.

విద్యుదుత్పాదక కేంద్రానికి నీటిని కాని వచ్చే కాలువలు, చల్లనీటిని విరజిమ్మేగోపురాల నిర్మాణం పూర్తి కావచ్చింది. కొత్తగూడెం నుండి ఈ కేంద్రానికి కోటి రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న రైలు మార్గం పని కూడా పూర్తి కావచ్చింది. ఈ విద్యుదుత్పాదక కేంద్రానికి సింగరేణి గనులనుండి సంవత్సరానికి 15 లక్షల 60 వేల టన్నుల వంతున బొగ్గు సరఫరా చేయడం జరుగుతున్నది.

మద్రాసు, మార్చి 11: డాక్టర్ పి. వి. రాజమన్నార్ అధ్యక్షతగల వాల్గవ పైనాన్స్ కమిషన్ మద్రాసులో తన అయిదు రోజుల సమావేశాన్ని నిన్నటి ముగించింది.

మీ జాతరంలో ప్రమాదాలున్నాయి
టైర్‌సోల్స్ రీట్రెడ్లను ఉపయోగించమని మీకు నా సలహా !
జారుటను నివారించి, క్షేమంగా నిక్కచ్చిగా ఆగండి.
స్టేన్‌టైర్
అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

ఇండోనేసియా నౌకాదళంలో తిరుగుబాటు

జాకార్తా, మార్చి 11—ఇండోనేసియా నౌకా దళంలో చెలరేగిన తిరుగుబాటును అణచివేయవలసిందిగా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో ఆదేశాలు జారీ చేశారు.

ఇండోనేసియా పర్యవేక్షాధిపతి లఖుసు డాక్టర్ సుకర్నో ఉత్తర్వును సంగ్రహ వార్తా బూపంలో అధికార వార్తా సంస్థ "ఆంటారా" పేర్కొన్నప్పటికి నౌకాదళంలో విస్ఫోటనంగా తిరుగుబాటు చెలరేగినదని ఆ శాఖ వర్గాలవారు పేర్కొంటున్నారు.

సురబాయా నౌకాదళ స్థావరంలో చెలరేగిన ఈ తిరుగుబాటులో 700 మంది మధ్యస్థాయి, క్రిందిస్థాయి అధికారులకు సంబంధం ఉన్నట్టు తెలుస్తున్నది.

ఈ నౌకా దళాధికారులలో చెలరేగిన అసంతృప్తి నిలదొలగుగా వ్యాప్తి చెందింది.

ఈ అధికారులు తమ కష్టనష్టాలను తెలుపుతూ ప్రజాసేవ మంత్రి పర్యాన్ని వారి ప్రతినిధులు కొన్ని వారాల క్రితం జకార్తాను పర్యవేక్షించిన నౌకా దళాధిపతి ప్రధాన సేనానికి సమర్పించారు. ఆ ప్రతినిధిత్వం సభ్యులలో సెలవుపెట్టి వెంటనే నిర్బంధంలో ఉంచారని తెలుస్తున్నది. డాక్టర్ సుకర్నో అదేంస్థితి సుబాయాలో సరిస్థితి స్వయంగా పరిశీలించే నిమిత్తం నౌకాదళ ఉపసేనాని అక్కడికి వెళ్ళారు. అసంతృప్తి చెందిన అధికారులు తమ గోడును తెలుపుతూ ప్రదర్శనలు జరిపారు. ఆ సమయంలో ఆ స్థావరం ప్రాంత మంతటినీ నౌకా దళ సైనికులు ముట్టడించి రాకపోకలను నిలిపివేశారు.

ఆ సందర్భంలోనే 100 మంది తిరుగుబాటు దారులను అరెస్టుచేసి నిర్బంధంలో ఉంచారు.

కొన్ని సందర్భాలలో కాల్పులు కూడా జరిగాయి. నేరారోపణ అధికారి ఒకరు హతుడైనాడు.

100 మంది తిరుగుబాటుదారులు లొంగిపోయారు. పరిస్థితులలోని పర్యవసాన ప్రాంతాలలో దాగుకొన్నారు.

ఈ నెల 6 వ తేదీలోగా స్థావరంలో సిబ్బంది అందరూ హాజరు కావాలని, అలా కాని పక్షంలో కఠిన చర్యలు తైకొనగలమని హెచ్చరిస్తూ జారీచేసిన ఉత్తర్వువల్ల ఫలితం కలుగలేదు.

ప్రమోషన్లు, వేతనాలు, జీతభత్యాలు, ప్రత్యేకించి ఆహార పదార్థాల ధరల పెరుగుదల ప్రభుత్వ విధానాలపై విమర్శలకు, అసంతృప్తికి దారితీశాయి.

(నాకెన్)

తెలివైనవారి సరాగాలు

న్యూఢిల్లీ, మార్చి 10: అర్థిక మంత్రి శ్రీ కృష్ణమాచారి, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా ఒకరినొకరు తమకన్నా తెలివైనవారుగా నేను రాజ్య సభలో అభివర్ణించుకున్నారు.

"వారా చాలా తెలివైనవారైనా" అర్థిక మంత్రి తమ ప్రతిపాదనపై 60 శాతం గుప్తధనం వెలికి వస్తుందనీ, మిగతా 40 శాతం "కల్పితమైన న్యాయసమ్మతమవుతుందనీ" భావిస్తున్నారా అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించారు.

"నాకన్న తెలివైన వారైన శ్రీ గుప్తా జవాబు కనుక్కోలేక పోరు" అన్నారు కృష్ణమాచారి.

రవాణా రేట్లు హెచ్చింపువల్ల ఎగుమతులు దెబ్బతినవు

లోక్‌సభలో సభ్యుల విమర్శకు రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ జవాబు

న్యూఢిల్లీ, మార్చి 11: రైలు రవాణా రేట్లను పెంచడంవల్ల ఎగుమతులు దెబ్బతింటాయన్న వాదాన్ని రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ శ్యామ్‌నాథ్ నేడు లోక్‌సభలో ఖండించారు.

ఎగుమతులకు ఉద్దేశించిన ఇనుము, ముడి మాంగనీసులకు ఇచ్చిన మినహాయింపులు కొనసాగగలవని ఆయన చెప్పారు. దాంతో పాటు ఎగుమతికి సంకల్పించిన మరికొన్ని వస్తువులపై రవాణా రేట్లు తగ్గగలవని, అయితే హెచ్చింపు ప్రతిపాదనలవల్ల ఎగుమతులకు దెబ్బతగలగలదని భవిష్యత్తులో ఎన్నడైనా భావించిన పక్షంలో మొత్తం పరిస్థితిని అంతటిని పునఃపరిశీలించి అవసరమైన చర్యలను తీసుకొనగలమని ఆయన చెప్పారు.

రైల్వే బడ్జెట్టుపై జరిగిన కోత తీర్మానం చర్చలో శ్రీ శ్యామ్‌నాథ్ జోక్యం కల్గించుకొని మాట్లాడుతూ, థిల్లీ రింగ్ రైలు పథకం 1967 సంవత్సరాంతానికి పూర్తి కాగలదని, ఇంతవరకు మూడవ వంతు పని జరిగినదని తెలిపారు.

ఈ పథకం క్రింద ఇంకా 11 మైళ్ళ రైలు మార్గాలను వేయవలసి ఉన్నదని, రింగ్‌రైలు మార్గంలో ప్రస్తుతం ఉన్న అయిదు స్టేషన్‌లతో సహా 12 స్టేషన్‌లు ఉంటాయని, పథకం అమలుకు రూ. 6.75 కోట్ల రూపాయల ఖర్చు కాగలదని విద్యుచ్ఛక్తితో లేదా డీజిల్‌తో నడిచే రైళ్ళను ఈ మార్గం పై ప్రవేశపెట్టాలని యోచిస్తున్నామని ఆయన చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో కొత్త రైలు మార్గాల కోసం సభ్యులు చేసిన విజ్ఞప్తులను గురించి ఆయన ప్రస్తావిస్తూ, కొత్త మార్గాల విషయంలో నిధుల కొరత ఉండడమే పెద్ద అడ్డంకిగా ఉన్నదని, నాల్గవ ప్రణాళికలో కొత్త మార్గాలకు 45 కోట్ల రూపాయలు మాత్రమే లభించగలదని భావిస్తున్నామని అన్నారు.

నగరాలలో రద్దీగా ఉండే ప్రాంతాలలో ఓవర్ బ్రిడ్జిలను, అండర్ బ్రిడ్జిలను నిర్మించ వలసిన అవసరం ఉన్నదని ఆయన అంగీకరించారు.

బిటన్, మార్చి 11: శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, జాంబియా అధ్యక్షుడు శ్రీ కెన్నెత్ కాండాలకు వచ్చే జూన్‌నెలలో లండన్‌లో జరుగబోయే కామన్వెల్త్ ప్రధానుల సమావేశం సందర్భంలో ప్రత్యేక ఉపన్యాసం ఏర్పాటు చేసి హార్వర్డ్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్లు ఇవ్వ నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఇదిలేదు ! ఇదిలేదు !!

తెల్లమచ్చలు

చూడ్రవ్యాల సహాయంతో దాగేసాడో ఆశ్చర్యకర శోధనము తెల్లమచ్చలను నుండి పోగొట్టుటలో 1925 సంవత్సరం నుండి ప్రభుత్వమాంతియున్నది. మీ దురదృష్టవశాత్తు మీ మచ్చలు మీకు తెలియకుండా మరికొన్నిరోజుల్లోనే పూర్తిగా బాగుచేయు తక్కువలదు. ఉచితంగా ఒక పాకెట్ నుండి ఉపశమనము పొందుటమే కాకుండా మీ కిగానపోయిన ఆత్మవిశ్వాసం

ASHOKA TREATMENT CENTRE
P. O. Katri Sarai (Gaya)

అన్నవిమంది యాత్రికులతో చక్కని సదుపాయములతో
తేది 26.4.65 న మరియు తిరుగు ప్రయాణము ఉన్నవి
సంపూర్ణదక్షిణదేశయాత్రి లలో
బాలానందలచారా? అయితే
వెడి మీకు ప్రాప్తించింది

ఆంధ్రా ట్రావెల్ సర్వీస్, గాంధీనగర్
విజయవాడ. ఫోను 2910

నేడే విడుదల!

లక్షల వ్యయ ప్రయాసలతో సృష్టించిన సంగీతరస సాహసోపేతమయిన అపూర్వ కిళోఛిత్రము

శరవణ పిక్చర్స్ వారి

రిక్షా రుక్కమ్మ

(ఈస్ట్‌మన్ కలర్)

సాధన
లక్ష్మీకపూర్
పృథ్వీరాజ్
ఓంప్రకాష్

సంగీతం : శంకర్ జైకిషన్ డైరెక్షన్ : కె. శంకర్

శ్రీనివాస మహల్ - విజయవాడ
వీరభద్రపిక్చర్స్ బ్యాలెన్స్ - రాజమండ్రి
తదుపరి చిత్రం: పూర్ణాభిషేకాలు - విశాఖపట్టణం

రాజశ్రీ రిలీజ్

12-3-65 నుండి న్యూ టాకీ - నెల్లూరు
13-3-65 నుండి శ్రీ వెంకటేశ్వర - గుంటూరు

పుష్పా పిక్చర్స్ వారి....

చిత్రరేఖ

ఈస్ట్‌మన్ కలర్

అశోక్ కుమార్ * మీనాకుమారి *
ప్రదీప్ కుమార్ * మహా ముద్....

దర్శకత్వం : కేదార్ శర్మ, సంగీతం : రోషన్. —పూర్ణాప్రొడక్షన్ రిలీజ్

SUVARNA



పైలట్

వివిధ రకాలలో నచ్చినది తీసుకోవచ్చు

1,3 & 4 రూ ఏరోపేటర్ ఫౌంటెన్ విధానంలో కొత్తగా ఎక్కువకాలం రక్షణ కూడా అరిస్తాయి

బహుమానాలు ఇవ్వ... ...న్, ప్రొటెక్టింగ్ పెన్సిల్‌తోసహా అందమైన పైలట్ గిఫ్ట్ సెట్. పైలట్ మరుగ కాగితంమీకూడా మృదువుగా వ్రాస్తుంది.

ఆకర్షణీయమైన రంగులు డిజైనులుగల అనేక రకాలలో మీరు నచ్చినవి ఇష్టమైనవి తీసుకోండి.

పైలట్ వ్రాత పరికరాలు - ప్రపంచ ప్రఖ్యాతిగన్న జపాన్ పైలట్ పెన్ కంపెనీ వారి సాంకేతిక సహాయంతో భారతదేశంలో తయారవుతున్నాయి.

గమనించండి పైలట్ పేరుతో పైలట్ పెన్ మాత్రమే వ్రాస్తుంది

ది పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: కాథరిన్ సెంటర్, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1



వెండితెర నవల ప్రతులకు: శ్రీ వెంకట సాయీ పబ్లికేషన్స్, మద్రాస్-17. రచన: గోపాటి. వెల రూపాయి

—MOULIS

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone: Vijayawada : 272 & 2660.